Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రెయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహాగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 225 విశాఖపట్నం, 21 జూన్ 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఏపీ అంటే అమరావతి.. పోలవరం: సీఎం చంద్రబాబు

అమరావతి: ఏపీ అంటే అమరావతి, పోలవరం అని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం అమరావతి నిర్మాణాల పరిశీలన అనంతరం సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో చంద్రబాబు మాట్లాడారు "అమరావతి రైతులు 1631 రోజులు ఆందోళన చేశారు. ఈ సంఖ్య కలిపితే వైకాపాకు వచ్చిన సీట్లకు సరిపోలుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రాజధాని పూర్తవుతుందనే నమ్మకంతో పోరాటాన్ని విరమించారు. రైతులందరికీ మన స్ఫూర్తిగా నమస్కారాలు. ఏపీ అంటే అమరా వతి, పోలవరం. ఎవరూ పక్క రాష్ట్రాలకు వలస వెళ్లకుండా ఉండాలనే ఉద్దేశంతో ఇక్కడ రాజధాని నిర్మాణం చేపట్టాం.

పోలవరం పూర్తయితే రాష్ట్రం మొత్తానికి నీరు వస్తుందనే ఉద్దేశంతో దానిని పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇచ్చాం. పోలవరం పూర్తయితే రాయలసీమ రతనాల సీమగా మారుతుంది. అందుకోసం విభజన చట్టం తోడ్పాటు తీసుకున్నాం. పోలవరాన్ని వైకాపా ప్రభుత్వం గోదారిలో కలిపేసింది. రాష్ట్రానికి వరంగా మారాల్సిన పోలవరం శాపంగా మారింది. ఇటీవల ఎన్నికల్లో కూటమికి చరిత్రలో ఎన్నడూ కనీవినీ ఎరుగని విజయం ప్రజలు కట్టబెట్టారు. వైకాపా 11 సీట్లకే పరిమితమైంది. రాజకీయాలకు పనికిరాని వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో గత అయిదేళ్లు ప్రత్యక్షంగా చూశాం. అమరావతి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాదు. కేంద్ర నిధులతో పోలవరం కట్టి, ఇక్కడి నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటే సాగునీటి రంగానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు"



"పోలవరం సందర్శించాక చాలా బాధేస్తోంది. ప్రజావేదికను కూల్చి జగన్ పాలన ప్రారంభించారు. పవిత్ర జలాలు, మట్టి తీసుకొచ్చి ప్రధాని శంకుస్థాపన చేసిన ప్రాం తం కాబట్టే ఆ మట్టే మనల్ని కాపాడింది. పవిత్రమట్టి చూసిన తర్వాత అదే అని పించింది. కొన్ని అల్లరిమూకలు ఇక్కడ ఏర్పాటు చేసిన నమూనాలను కూడా ధ్వం సం చేశాయి. అమరావతి రైతులు వాటిని కాపాడుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. పైపులు, రోడ్డు, మట్టిని దొంగతనం చేస్తున్నా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎక్కడ కట్టిన బిల్డింగులు అలాగే ఉన్నాయి. ఐకానిక్ కట్టడాలన్నీ నిలిచిపోయాయి. ఎలాంటి మార్పు చేయలేదు. పూర్తి కావాల్సిన ఎన్నో పనులు నిలిపివేశారు. ఐఏఎస్, ఐపీఎస్ భవనాలు, అసెంబ్లీ బిల్డింగ్ ఉం డాల్సిన చోట తుమ్మచెట్లు మొలిచాయి. రాజధాని పూర్తయి ఉంటే (చిత్రాన్ని చూపించారు) ఈ పాటికి ఇలా ఉండేది. కేంద్రం ఇచ్చిన ప్రోత్సాహంతో రాష్ట్రంలోని ప్రాంతాల్లో 11 కేంద్రీయ విద్యాసంస్థలు ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ఆనాడే స్పష్టమైన విధానం ప్రకటించాం.

శివరామకృష్ణ కమిటీ చెప్పినట్లుగా సెంట్రల్‌లో అమరావతిని ఏర్పాటు చేశాం. అయినా రాజధానిపైన బురదజల్లే ప్రయత్నం చేశారు. అమరావతి బ్రాండ్‌ను దెబ్బతీయాలని చూశారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ అని ఆరోపించారు. విషం చిమ్మి సింగపూర్ కన్సార్టియంను తరిమేశారు. ఇక్కడి రైతులు స్వచ్ఛందంగా భూములిస్తే వారిపై ఎన్నో అపవాదులు వేశారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారు. అయిదేళ్ల తర్వాత మీ రాజధాని ఏది అని అడిగితే చెప్పుకోలేని పరిస్థితికి తీసుకొచ్చారు. ఇలాంటి వ్యక్తులకు ఓటేసిన వారు ఆలోచించుకోవాలి. అమరావతి, పోలవరం మాకేం సంబంధం అనుకోవద్దు. తెలుగుజాతి గర్వంగా తలెత్తుకునేలా రాజధాని నిర్మాణం ఉండాలి.

కర్నూలును ఆధునిక నగరంగా తయారు చేయాలి. 70-80 దేశాల్లో తెలుగు ప్రజలు అమరావతిని నాశనం చేయడంపై నిరసన తెలిపారు. రౌడీయిజం రాజకీయాల్లో లేకుండా చేస్తాం. అలాంటి వారిని ఉక్కుపాదంతో అణచివేస్తాం. రుషులు తపస్సులు చేసిన ప్రాంతం రుషికొండను నాశనం చేశారు. ఖజానా మొత్తం ఖాళీ అయ్యింది. లెక్కలు చూపించి.. చూపించకుండా ఎన్నో చోట్ల అప్పులు తీసుకొచ్చారు. హిరోషిమా, నాగసాకిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజావేదికను జగన్ విధ్వంసానికి గుర్తుగా అలాగే ఉంచుతాం.గత సీఎంలు చేతనైతే అభివృద్ధి చేశారు. లేకుంటే ఊరుకున్నారు. జగన్‌లా చేయలేదు." అని చంద్రబాబు తీవ్ర స్థాయిలో గత వైకాపా ప్రభుత్వంపై మండిపడ్డారు.

## ఇప్పుడు నా బాధ్యత మరింత పెరిగింది: పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కూటమి ఘన విజయాన్ని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇక ఏపీ ఉప ముఖ్యమంత్రిగా జనసేనాని పవన్‌కల్యాణ్ తాజాగా బాధ్య తలు స్వీకరించిన సంగతి తెలిసిందే. పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా ఆయన బాధ్యత స్వీకరించిన అనంతరం తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. దీనికి సంబం ధించిన వీడియోను పవన్ షేర్ చేశారు. తన బాధ్యత మరింత పెరిగిందన్నారు.



చాలా అరుదుగా పవన్ కల్యాణ్ తన ఇన్‌స్టాలో పోస్ట్ పెడుతుంటారు. దీంతో ఆయన తాజాగా పంచుకున్న వీడియో వైర ల్‌గా మారింది. 'ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం గౌరవంగా ఉంది.

(మిగతా 2లో)

## అసెంబ్లీ ప్రోటెం స్పీకర్ గా గోరంట్ల బుచ్చయ్య చౌదరి



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ప్రోటెం స్పీకర్ గా సీనియర్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరితో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గురువారం సాయంత్రం రాజ్ భవన్ లోని దర్బార్ హాల్ లో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రస్తుతం రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహిస్తున్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రొటెం స్పీకర్ గా ప్రమాణ స్వీకారం చేయడంపై మంత్రులు, శాసనసభ్యులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రొటెంస్పీకర్ గా తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని గోరంట్ల బుచ్చయ్య చౌదరి వెల్లడిస్తూ ఈ సందర్భంగా ప్రొటెం స్పీకర్‌గా తనతో ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

(మిగతా 2లో)

## రాజ యోగా తోనే సంపూర్ణ మానసిక ఆరోగ్యం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జా తీయ యోగా దినోత్సవం ఈనెల 21 న జరుగుతుందని ప్రజా పిత బ్రహ్మ కుమారీస్ సంస్థ హెచ్ బీ కాలని బ్రాంచ్ రాజ యోగ ధ్యానం టీచర్ రమ తెలిపారు. ఈ మేరకు డాబా గార్డెన్స్ వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏటా జూన్ 21 న ప్రపంచ దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుగుతుందని గుర్తు చేశారు. యోగా శాంతికి చిహ్నం అన్నారు. మానవులు గర్వించే రీతిలో దేశ రాజయోగ వైభవం ఇంకా పెరగాలి. పూర్వం ఋషులు మునులు రాజ యోగ ప్రాచుర్యంలోకి తెచ్చారు. ప్రజలంతా యోగ, రాజ యోగ సాధన చేయడం ద్వారా సంపూర్ణ మానసిక ఆరోగ్యం పొందాలి. వయసు తో సభందం లేకుండా అందరూ సాధన చేయాలి. ప్రపంచం లో గల 140 దేశాల్లో 9,200 పైగా వున్న బ్రహ్మ కుమారిస్ సేవా కేంద్రాల్లో ఉచిత రాజ యోగ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని గుర్తు చేశారు. భారత దేశ పురోభివృద్ధి, ప్రపంచ శాంతి ప్రతి ఒక్కరి మానసిక, శారీరక ఆరోగ్యం మీద ఆధార పడి ఉంటుంది. యోగా శరీరానికి మాత్రమే పరిమితం కాదు. అతి భౌతిక శక్తి ఆత్మ లేదా ప్రాణ శక్తికి కూడా సంబంధించినది . పదవ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా తెలిపారు. సహజ రాజ యోగాన్ని ప్రపంచానికి ఒకే రకమైన రీతిలో పరమేశ్వరుడు మాత్రమే సహజ రాజయోగ రూపంలో నేర్పిస్తున్నారు. ఈశ్వర ధ్యానం ఆధారంగా శారీరక, మానసిక సామాజిక ఆధ్యాత్మిక ఆరోగ్యం ప్రతి ఒక్కరికీ ఉచితంగా లభించడం తేలికగా నిత్య దిన చర్యలో అన్ని వయసుల వారు సహజ రాజ యోగం ద్వారా శారీరక మానసిక రెండు రకాల ప్రయోజనం పొంది, దురాలోచనలు, దుర్గుణాలు దుర్వ్యాసనాలు తొలగించుకుని మానవులు దివ్య గుణాలు వుండే దేవతులుగా అయినపుడు వచ్చే స్వర్ణ యుగంలో భారత దేశమే స్వర్గంగా వుంటుంది అన్నారు.

విశాఖలో హెచ్‌బి కాలనీ, వన్ టౌన్ బురుజు పేట, ఎంవీపి కాలనీ సెక్టార్ 1 నేతాజీ పార్కు, మహా రాణీ పేట కలెక్టర్ ఆఫీసు డౌన్, శాంతి పురం, రైల్వే న్యూ కాలనీ వినాయక గుడి, గాజువాక బీసీ రోడ్డు, అగణం పూడి, మల్కా పురం అంబేద్కర్ కాలనీ ప్రాంతాల్లో ఉన్న బ్రహ్మ కుమారిస్ బ్రాంచీలలో ఉచిత రాజ యోగ శిక్షణ ఇవ్వడం జరుగు తుందని ఆమె గుర్తు చేశారు.

అనంతరం సీనియర్ పాత్రి కేయులు ఆర్. నాగ రాజు పట్నాయక్, ఆ డా రీ కొండల రావు, చిట్టి బాబు ఘనంగా సత్కరించారు. మీడియా సమావేశంలో బాల వికాస్ ఫౌండేషన్ కార్యదర్శి నరవ ప్రకాశ రావు, బ్రాహ్మకుమారిస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్నెల్లలో అందిస్తాం : టిడ్కో ఇళ్లను పరిశీలించిన గంటా



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైసీపీ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన టిడ్కో ఇళ్లను ఆర్నెల్లలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. పేదల ఇళ్ల నిర్మాణానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తుందని ఆయన తెలిపారు. 6 వ వార్డు పి.ఎం.పాలెం లాస్ట్ బస్టాప్ దగ్గర నిర్మాణ దశలో వదిలేసిన టిడ్కో ఇళ్లను గురువారం పరిశీలించారు. అర్బన్ ప్రాంతంలో మురికివాడలు పెరగ కుండా టిడిపి ప్రభుత్వం రూపొం దించిన టిడ్కో ఇళ్లను వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వదిలేసిందని విమర్శిం చారు. 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ ఇళ్లను హాల్, బెడ్ రూం, కిచెన్, బాత్రూం లు ఉండేలా డిజైన్ చేశామన్నారు. పేద వాడి సొంతింటి కలను నిజం చేసేలా చేపట్టిన టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని పేర్కొ న్నారు. లబ్ధిదారుల అర్హతల విషయంలో నెలకొన్న సమస్యలను కూడా పరిష్కారం చేస్తామన్నారు. నిర్మాణానికి నోచుకోని హుద్ హుద్ ఇళ్లను పూర్తి చేయడంపై కూడా దృష్టి సారిస్తామని చెప్పారు. బక్కన్నపాలెంలో 6 ఎకరాల్లో 8 బ్లాకుల్లో 365 చదరపు అడుగుల విస్తీర్ణం గల 384 టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టినట్టు వివరించారు. 254 మందికి రూ.5.41 కోట్ల రుణాలు కూడా అందించడం జరిగిందన్నారు. భీమిలి నియోజకవర్గానికి 3,380 టిడ్కో ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అప్పు 13 లక్షల కోట్లకు చేరిందని, రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి అప్పుల కుప్పగా మార్చేశారని దుయ్య బట్టారు. ప్రతి శాఖలో జరిగిన అంశాలపై శ్వేత పత్రం విడుదల చేసి బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటిం చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, ల్యాండ్

(మిగతా 2లో)

## లోక్‌సభలో ప్రతిపక్ష నేత ఎవరనేది.. వారి చేతుల్లోనే



పుణె: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రంలో కొత్త సర్కారు కొలువుదీరింది. జూన్ 24 నుంచి పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమయంలో స్పీకర్ పదవి ఎవరికి దక్కొచ్చనే అంశం ఉత్కంఠగా మారింది. మరోవైపు లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా విపక్ష 'ఇండియా' కూటమి ఎవరిని ఎంపిక చేస్తుందనేదానిపైనా ఆసక్తి నెలకొంది. అయితే.. ఈ విషయాన్ని కాంగ్రెస్ నిర్ణయిస్తుందని ఎన్సీపీ(ఎస్పీ) నేత శరద్ పవార్ తెలిపారు. తమ కూటమిలో ఆ పార్టీకే ఎక్కువ సీట్లు ఉన్నాయని గుర్తుచేశారు.

"కూటమిలో అత్యధిక సీట్లు దక్కించుకున్న పార్టీకి చెందిన నేతకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత హోదా దక్కేలా గతంలో మా మధ్య ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం 99 సీట్లతో కాంగ్రెస్ అగ్రస్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో ఎవరు ఆ హోదాలో

(మిగతా 2లో)

## విలువలకు నిలువుటద్దం రామోజీరావు : ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తెలుగు పత్రికా రంగంలో విలువలతో ఈనాడు పత్రికను నడిపిన చెరుకూరి రామోజీరావు విలువలు, పట్టుదలకు నిలువుటద్దంగా నిలిచారని విశాఖ పార్ల మెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్ అన్నారు. గురువారం శివాజీపాలెం లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో స్వర్గీయ రామోజీరావు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ రామోజీ గ్రూపు సంస్థల పూర్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీభరత్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్భయంగా ప్రచురించి ప్రజా పత్రికగా ఈనాడు వెలుగొందిం దని కొనియాడారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పలు అధికార పాలకపక్షంలో ఉన్న పార్టీల విధానాలను ప్రశ్నించి మంచి మార్పును తీసుకురావడం లో ఈనాడు పత్రిక కీలకంగా వ్యవహరించిం దన్నారు. నీతికి, నిజాయితీకి కట్టుబడి ఎన్ని సమస్యలు ఎదురైనప్పటికీ లక్ష్య సాధనలో రామోజీరావు గారు అలు పెరగని పోరాటం చేశారని కొని యాడారు.

ఈ కార్యక్రమంలో తూర్పు నియోజక వర్గం శాసనసభ్యులు వెలగపూడి రామ కృష్ణబాబు మాట్లాడుతూ ముందు చూపు, పట్టుదలతో తాను అనుకున్న లక్ష్యాలను సాధించిన మహోన్నత వ్యక్తి రామోజీరావు అన్నారు. పార్టీలకు అతీతంగా విలువలతో వార్తలను ప్రచురించడం ద్వారా ఈనాడు పత్రిక ప్రజల మన్ననలను పొందిందన్నారు. అప్పట్లో పలు పత్రికలు రైల్వేజంక్షన్‌గా ఉన్న విజయవాడల ప్రారంభిస్తే రామోజీరావు మాత్రం ముందు చూ పుతో వ్యవహరించి విశాఖలో ఈనాడు దినపత్రికను ప్రారంభించి నలుదిశలా విస్తరింపజేశారన్నారు. పక్కా ప్రణాళి కతో, నిబద్ధతతో నిరంతరం శ్రమించి రామోజీరావు వివిధ సంస్థలను ఏర్పాటు చేసి రాణించారన్నారు.

ఈ కార్యక్రమంలో

(మిగతా 2లో)



## (మొదటి పేజీ తరువాయిలు)

### ఇప్పుడు నా బాధ్యత మరింత పెరిగింది: పవన్ కల్యాణ్

ఇప్పుడు నా బాధ్యత మరింత పెరిగింది. రాష్ట్రానికి అంకితభావంతో, చిత్తశుద్ధితో సేవ చేయడానికి కట్టుబడి ఉన్నాను. ప్రతి ఒక్కరికీ సంపన్నమైన, సుస్థిరమైన భవిష్యత్తును అందించాలని ఆసక్తిగా ఉన్నాను' అని పేర్కొన్నారు.

ఇక పవన్ షేర్ చేసిన వీడియోలో ఆయన మంగళగిరి పార్టీ ఆఫీసు నుంచి బయలుదేరి తన ఛాంబర్‌కు వచ్చి పూజలు నిర్వహించడం చూపించారు. ఫైల్స్ మీద సంతకాలు చేయడంతో పాటు పలువురు అధికారులకు ఆయన అభివాదం చేయడం చూపించారు. ఈ వీడియోపై సినీ, రాజకీయ ప్రముఖులు స్పందిస్తున్నారు. శుభాకాంక్షలు చెబుతున్నారు.

### ఆర్నెల్లలో అందిస్తాం : టిడ్కో ఇళ్లను పరిశీలించిన గంటా

టైటలింగ్ యాక్ట్ రద్దు, 4 వేలకు పెన్షన్ పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్యం పెంపు ఫైళ్లపై సంతకం చేసి అన్న మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం తమదని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోరాడ రాజబాబు, చిక్కాల విజయ్ బాబు, జనసే న నాయకుడు శాఖారి శ్రీనివాస్, బీజేపీ భీమిలి ఇంచార్జి రామానాయుడు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

### లోక్‌సభలో ప్రతిపక్ష నేత ఎవరనేది..

ఉంటారనేది ఆ పార్టీనే నిర్ణయిస్తుంది. అనంతరం కూటమి సభ్యుల ఆమోదం అవసరం" అని పుణెలో మీడియాతో మాట్లాడుతూ శరద్ పవార్ చెప్పారు. ఇదిలా ఉండగా.. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ పేరును ప్రతిపాదిస్తూ చేసిన తీర్మానాన్ని సీడబ్ల్యూసీ ఇటీవల ఏకగ్రీవంగా ఆమోదించిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ వెల్లడించారు.

లోక్‌సభ డిప్యూటీ స్పీకర్‌గా ఎవరైనా ప్రతిపక్ష నేత ఉండేలా ప్రయత్నాలు చేస్తారా? అనే ప్రశ్నకు శరద్ పవార్ స్పందిస్తూ.. గత రెండు ప్రభుత్వాల్లో ప్రధాని మోదీ ఈ నియమాన్ని పాటించలేదన్నారు. ఈ అంశంపై చర్చ జరిగినా.. సానుకూల ఫలితం వస్తుందని భావించడం లేదని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) మెరుగైన ఫలితాలు సాధించిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ప్రధాని మోదీపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, ఆయన హామీ నకిలీదని తేలిందన్నారు. రాష్ట్రంలోని 48 లోక్‌సభ స్థానాల్లో ఎంవీఏ 30 చోట్ల గెలుపొందింది.

## విలువలకు నిలువుటద్దం రామోజీరావు : ఎంపీ శ్రీభరత్

ఈనాడు పూర్వ ఎడిషన్ ఇన్చార్జి సర్వేశ్వరరావు మాట్లాడుతూ 1974 నుంచి ఈనాడు అంచెలంచెలుగా ఎదిగిన వైనాన్ని వివరించారు.

ఉన్నత స్థానాలు అధిరోహించిన రామోజీరావు ఉద్యోగులు, సిబ్బంది పట్ల సానుకూలతతో వ్యవహరించేవారన్నారు. ఈనాడు దినపత్రికను విలువలతో రూపొందించడంలో రాజీలేని పోరాటం చేశారన్నారు. రామోజీరావు స్ఫూర్తితో పూర్వ, ఉద్యోగులు ఇప్పటికీ వివిధ సంస్థల్లో రాణించడం ఆనందదాయకమన్నారు. రామోజీరావు అనుసరించిన విధానాలను, ఉద్యోగుల ప్రగతికి వేసిన బాటలను మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన రామోజీ గ్రూప్ సంస్థల పూర్వ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో రామోజీ గ్రూపు సంస్థల మాజీ ఉద్యోగస్తులు దాసరి శివ కుమార్ రెడ్డి, జీ.సత్యనారాయణ, జీ. ములకోటి, సుబ్బయ్య, అర్. శ్రీనివాసరావు, ఏ వీ సత్యనారాయణ, పేడాడ రమేష్, సత్య ప్రసాద్, అరుణ్ కుమార్, రాజేష్ పాడి, అర్వీ రమణ, ఎస్.నారాయణరావు, పట్టేపు నాగేశ్వరరావు, అర్ ఎస్ బి కృష్ణారావు, రాధ కృష్ణ, నాగేశ్వర రావు, బోడాల సత్యనారాయణ, రౌతు శ్యామలరావు, జీ. మహేష్, ఈనాడు ఏజెంట్లు, మాజీ ఏజెంట్లు, సబ్ ఎడిటర్లు పాల్గొన్నారు.

## సమస్యలపై దృష్టి సారించిన ఎమ్మెల్యే రాజు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం పట్టణంలో నెలకున్న సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే కె. ఎస్. ఎన్. ఎస్ రాజు దృష్టి సారించారు. వీధుల్లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి అక్క డికక్కడే అధికారులతో చర్చిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం శివా లయం వీధి, ప్రేమసమాజం, రైతు బజార్, చందకి వీధి ప్రాంతాలలో పర్యటిం చారు. శివాలయం వీధిలో విద్యుత్తు, నీటి సమస్యలు తెలియ జేశారు వెంటనే విద్యుత్తు ఏఈ పంచాయతీ కార్యదర్శిలను పిలిచి సమస్య పరిష్కరించారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179

## చేనేత జౌళి శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సవిత



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** సమకాలీన మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సంప్రదాయ నైపుణ్యాలను కాపాడుకుంటూ చేనేత రంగాన్ని అభివృద్ధి పథంలో పయనింపచేయటమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత అన్నారు. ఆధునిక ఫ్యాషన్ పోకడలతో సాంప్రదాయ హస్తకళను మిళితం చేస్తూ యువతరం డిమాండ్‌లకు అనుగుణంగా చేనేత వస్త్రాలను రూపొందిస్తున్నామన్నారు. గురువారం సచివాలయంలో చేనేత మరియు జౌళి శాఖ మంత్రిగా సవిత బాధ్యతలను స్వీకరించారు. చేనేత, జౌళి శాఖతో పాటు వెనుకబడిన తరగతుల సంక్షేమం శాఖ మంత్రిగా కూడా ఆమె బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరి, వెంకటగిరి, చీరాల, ధర్మవరం, పులుగుర్తలలో చేనేత వర్గాల అభ్యున్నతికి ఉద్దేశించిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం అమలుకు సంబంధించి తొలి సంతకం చేనేత, జౌళి శాఖ మంత్రిగా చేశారు. మొత్తం 180 మంది నేత కార్మికులకు ప్రయోజనం చేకూర్చేలా కార్యక్రమం రూపొందింది.

మరోవైపు ఆప్కో(ఆంధ్రప్రదేశ్ స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ) సహకారంతో చేనేత, జౌళి శాఖలోని అంతర్గత క్లస్టర్ డిజైనర్లు రూపొందించిన కొత్త వస్త్రాల సేకరణను సవిత ప్రారంభించారు. స్థానిక కళాకారులకు మద్దతుగా మంత్రి ఆప్కో నుండి క్రోచెట్ లేస్ కాటన్ చీర, లేపాక్షి నుండి ఏటికొప్పాక ఎద్దుల బండిని కొనుగోలు చేశారు. ఈ కొనుగోళ్లు ఆంధ్రప్రదేశ్ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వం, హస్తకళను ప్రోత్సహం, సంరక్షణలో ఆమె నిబద్ధతను నొక్కిచెప్పాయి. రాష్ట్రంలో ఓడిఓపి ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు సచివాలయంలో ఏర్పాటు చేసిన ఓడిఓపి ప్రదర్శనను కూడా మంత్రి పరిశీలించారు. కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి సునీత, ఆప్కో ఎండి పావన మూర్తి, జిఎం తనూజ రాణి, లేపాక్షి ఎండి బాలసుబ్రమణ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ కాలేజీ మరియు హాస్టల్ ఫీజులు భారీగా పెంపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** యూనివర్సిటీలో తవ్వినకొద్దీ అక్రమాలు బయటపడుతున్నాయి అందులో భాగంగా యూనివర్సిటీ విద్యార్థుల కాలేజీ ఫీజులు గత ఐదు సంవత్సరాలలో ఆంధ్ర యూనివర్సిటీలోనీ కాలేజిలో ఫీజులు భారీగా పెంచబడినవి అదే రకంగా మెసే చార్జీలునెలకు 4500 వరకు భారం ను విద్యార్థుల పై మోపబడింది .అని ఆంధ్ర యూనివర్సిటీలో నిరసన దీక్షలు చేస్తున్నటువంటి ఆంధ్ర విశ్వ కళాపరిషత్ పరిరక్షణ సమితి ఆరోపించారు. తక్షణమే ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేసిరు.అదే రకంగా యూనివర్సిటీ ఆవరణలో నాగార్జున హాస్టల్ ని మరియు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ని లేడీస్ కి కేటాయించి యూనివర్సిటీలో అనేకమైనటువంటి అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మార్చినారు. మహారాణి పేట లోని లేడీస్ ఫ్యాషన్ ని వైసిపి నాయకులకు లీజికిచ్చే ఆలోచనలో ఉన్నట్టు మరియు బీచ్ లోని యోగా విలేజ్ కూడా వైసిపి నాయకులకు లెజుకి ఇచ్చే ఆలోచన ఉన్నట్టు తెలుస్తుంది. డిస్టెన్స్ మోడ్ లో ప్రైవేట్ కళాశాలలోని వ్యక్తులకు ఉన్నత పదవులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నత పదవులు ఇచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు చదువుకునే ఫీజులను భారీగా పెంచారు. రిటైర్డ్ ప్రొఫెసర్ తక్షణమే ప్రిన్సిపాల్ పదో నుంచి తప్పుకోవాలని ఈ సందర్భంగా పరిరక్షణ సమితి సభ్యులు కోరారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ఐ సభ్యులు మద్దతు పలికారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డాక్టర్ ఎం సురేష్ మీనన్ డాక్టర్ పి శ్రీనివాస్ ఆరేటి మహేష్ డాక్టర్ దాస్ డాక్టర్ నాయుడు డాక్టర్ సురేష్, సాగరు, aisf నయకులు రాంబాబు నాగరాజు పాల్గొన్నారు.

## తక్షణమే బిఎన్ రోడ్డు మరమ్మతులు : ఎమ్మెల్యే రాజు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం నియోజకవర్గంలో అధ్వానం గా ఉన్న బియన్ రోడ్డు మరమ్మతులు వెంటనే చేపడుతామని చోడవరం శాసనసభ్యులు కె ఎస్ యన్ ఎస్ రాజు అన్నారు. మంగళవారం ఆయన చోడవరం నియోజకవర్గం రోలుగుంట రావికమతం మండలాల్లోనూ పర్య టించి ఎక్కడెక్కడ రోడ్లు అద్వానంగా ఉన్నాయో రోడ్డు కాంట్రాక్టర్, స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ బి. ఎన్ రోడ్డు అధ్వాన్నంగా ఉండడం వల్ల పలుమార్లు వాహనచోధకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అ సంపూర్తిగా నిలిచి పోయిన రోడ్డు పనులు పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బిఎన్ రోడ్డు ను నిర్మించి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యన్నారాయణ, తమరాన దాసు పాల్గొన్నారు.

### పంచాంగం

శుక్రవారం 21-06-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, గ్రీష్మరుతువు
జ్యేష్ఠమాసం

| | |
|---|---|
| తిథి | : శు. చతుర్దశి ఉ. 06.32 ల పూర్ణిమ |
| నక్షత్రం | : జ్యేష్ఠ సా. 06.28 |
| వర్జ్యం | : లేదు |

## విద్యా కిట్లు అందజేత



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండలం లో పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం విద్యా కిట్లను అందజేసే కార్యక్రమం జరిగింది. బడికి పోతాం కార్యక్రమం లో భాగం గా అమానం పంచాయితీ పరిధి అమానం, జీరుపేట, నక్కెళ్ళ పేట తదితర గ్రామాల్లో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న తెలుగుదేశం అధ్యక్షులు చుక్క ఆదిరెడ్డి పాఠశాలల విద్యార్థులకు విద్యాకానుక కిట్లలో గల స్కూల్ బాగ్స్, ,పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, షూస్, బెల్ట్ లను అందజేశారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయిలు, ఉపాధ్యాయులు వంగపండు దుష్యంత్ విద్యా కమిటీ అధ్యక్షులు, టీడీపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిబిసి ఆధ్వర్యంలో యోగా చిత్ర ప్రదర్శన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిసి) ఆధ్వర్యంలో నగరంలోని బీచ్ రోడ్డులో గల యోగా విలేజ్ వద్ద భారీ చిత్ర ప్రదర్శన నిర్వహిస్తున్నారు. భారత ప్రభుత్వం యోగాను నిత్య జీవితంలో అలవర్చుకోవాలని పిలుపునివ్వడంతో ప్రతి ఏడాది జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా యోగా విలేజీ వద్ద ఐదు రోజుల పాటు భారీ చిత్ర ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు సిబిసి ఆంధ్రప్రదేశ్ అడిషనల్ డెరెక్టర్ జనరల్ రాజేంద్ర చౌదరీ తెలిపారు. ఈ చిత్రప్రదర్శనను విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్ ప్రారంభిస్తున్నారు. ఈ ఐదురోజుల చిత్రప్రదర్శనను విశాఖనగరవాసులు పెద్ద సంఖ్యలో తిలకించి మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా విశిష్ఠతను తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు యోగాసనాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఐదు రోజుల పాలు బీచ్ రోడ్ యోగా విలేజీ వద్ద నిర్వహించే ఈ ఉచిత ప్రదర్శనను ప్రజలు వినియోగించుకోవాలని చౌదరీ కోరారు.

# అసలు మనం యోగా ఎందుకు చేయాలి?



దాదాపు 6,000 సంవత్సరాల చరిత్ర కలిగిన యోగాతో శారీరిక ఆరోగ్యమే కాదు, మానసిక ఆరోగ్యంగా కూడా బేషుగ్గా ఉంటుంది. ఇది శరీరాన్ని, మనస్సును ఆధ్యాత్మిక స్థితిని తీసుకువెళుతుంది. యోగా శరీరాన్ని, మనస్సును పునరుజ్జీవింపజేస్తుంది. యోగా చేయడం వల్ల హేతుబద్ధత, భావోద్వేగం, సృజనాత్మకత పెరుగుతాయి. అందుకే ప్రతి ఒక్కరి జీవితంలో యోగా అంతర్భాగం కావాలని నిపుణులు చెబ్నుతున్నారు. దీనివల్ల ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు.

**యోగా అంటే ఏమిటి?**

యోగా అనే పదం సంస్కృత పదమైన యుజ్ నుంచి ఉద్భవించింది. యుజ్ అంటే జోడించడం లేదా ఏకాగ్రత పెట్టడం అని అర్థం. అందుకే యోగా అనేది మనస్సును ఏకాగ్రతపై కేంద్రీకరించే చర్య. విలువైన యోగాను ప్రపంచానికి పరిచయం చేసింది పతంజలి మహర్షి. యోగ సాధన సంకుచిత అహంతో నిండిన వ్యక్తిత్వాన్ని విస్తృతం చేస్తుంది. ఉన్నత స్థానానికి తీసుకువెళు తుంది. మనల్ని మనం శారీరకంగా చురుకుగా ఉంచుకోవడమే కాకుండా ఇది నిరాశకు, మానసిక సమస్యకు కూడా ఒక పరిష్కారాన్ని అందిస్తుంది. అందుకే యోగాను చిత్తవృత్తి నిరోధః అంటారు. అంటే మనసును నియంత్రించే కళ అని అర్థం. యోగా పరిధి విస్తారమైనది. యోగా అంటే కేవలం ఆసనాలు లేదా ప్రాణాయామాలు మాత్రమే కాదు. భారతదేశానికి చెందిన ప్రాచీన భారతదేశంలోని ఋషులు ప్రపంచానికి ఇచ్చిన జ్ఞానం ఇది. యమ, నియమ, ఆసనం, ప్రాణాయామం, ప్రత్యాహర, ధారణ, ధ్యానం, సమాధి అనేవి అష్టాంగ యోగాలు.

**యోగా ప్రధాన రకాలు**

చంచలమైన మనస్సును నియంత్రించడానికి, ఏకాగ్రతను తీసుకురావడానికి యోగా సహాయపడుతుంది. యోగాలో ప్రధానంగా ప్రాణాయామం, ఆసనాలు, వ్యాయామాలు ఉంటాయి.

**ప్రాణాయామం:** దీని అర్థం ప్రాణాన్ని నియంత్రించడం లేదా శ్వాసించడం. యోగాలో ప్రాణాయామం అంటే శ్వాసపై నియంత్రణ పొందడం అని అర్థం. ప్రాణాయామం ప్రధాన ఉద్దేశ్యం ఏకాగ్రతను సాధించడం. శ్వాసపై నియంత్రణ పొందడం ద్వారా మనస్సు చంచలతను నియంత్రించొచ్చు. క్రమం తప్పకుండా ప్రాణాయామం చేయడం వల్ల శరీరంలో ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. ఇది శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

మానసిక ఆరోగ్యం కోసం ప్రాణాయామం చేసినట్లే శారీరక ఆరోగ్యం, ఫిట్ నెస్ కోసం ఆసనాలు వేస్తారు. ముఖ్యంగా ఎక్కువ సేపు కూర్చునే సామర్థ్యం వ్యాయామాల్లో భాగం. ఆసనాలు మంచి ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. శారీరక వ్యాయామాలతో పోలిస్తే శరీరాన్ని వివిధ భంగిమల్లో ఉంచడం వల్ల అవగాహన, వినడం, ఏకాగ్రత అభివృద్ధి చెందుతాయి. ఆసనాలు శరీరాన్ని సమతుల్య స్థితిలో ఉంచుతాయి.

**వ్యాయామాలు**

వ్యాయామాలు, యోగా యొక్క మరొక భాగం. శారీరక దృఢత్వం, ఆరోగ్యం, శ్రేయస్సును పెంపొందించే శారీరక శ్రమే వ్యాయామాలు. ఇది కండరాలను, హృదయనాళ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. గుండె జబ్బులు, మధుమేహం, ఊబకాయం వంటి వ్యాధులను నివారించడంలో సహాయ పడుతుంది. అలాగే వ్యాయామాలు నిద్రలేమి వంటి సమస్యను దూరం చేస్తాయి.

**యోగా ప్రయోజనాలు**

యోగా ఒత్తిడితో జీవితం నుంచి, అలసట నుంచి ఉపశమనం కలిగిస్తుంది. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చు. శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు, యోగా ఏకాగ్రతను కూడా పెంచుతుంది. అలాగే మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరుస్తుంది.

**ఏకాగ్రత పెరగడం**

ప్రాణాయామం, వేరే ఆసనాలు చేసేటప్పుడు శ్వాసపై నియంత్రణను సాధించవచ్చు. కాబట్టి ఇది ఏకాగ్రతను మరింత పెంచుతుంది. యోగాలో ధ్యానం అనేది ఒక పరిస్థితి కాబట్టి, ఇది మానసిక స్పష్టతను పెంచుతుంది.

**బరువు నియంత్రణ**

యోగా బరువు తగ్గడానికి ప్రత్యేకంగా సహాయపడదు. కానీ శరీరం పై అవగాహన పెంచడానికి సహాయపడుతుంది. సరైన భంగిమలను ప్రాక్టీస్ చేయడం వల్ల ప్రేగు రవాణా మెరుగుపడుతుంది. స్థిరమైన ఆహారం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయ పడుతుంది.

శరీరానికి ఆహారం, వ్యాయామం ఎలా అయితే అవసరమో, విశ్రాంతి కూడా అంతే అవసరం. అనేక యోగాసనాలు శరీరానికి, మనస్సుకు అవసరమైన విశ్రాంతిని అందిస్తాయి. చాలా భంగిమలు నిద్రలేమి వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ధ్యానం ద్వారా రోజువారీ చింతలను అధిగమించవచ్చు.

**శ్వాసను మెరుగుపరుస్తుంది**

ప్రాణాయామం చేయడం ద్వారా శ్వాసపై పూర్తి నియంత్రణ సాధించవచ్చు. ఇది శరీరానికి ఆక్సిజన్ సరఫరాను పెంచుతుంది. అందువల్ల యోగా అనేక ఆరోగ్య సమస్యలను పరిష్కరించగలదు.

**ఒత్తిడి నుంచి ఉపశమనం**

ప్రస్తుత జీవనశైలిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో ఒత్తిడి ఒకటి. యోగా దీనికి చక్కటి పరిష్కారం. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా మీరు అన్ని ఉద్రిక్తతలను వదిలించుకోవచ్చు. అలాగే ఒత్తిడి లేని జీవితాన్ని ఆస్వాదించవచ్చు.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 21-06-2024


## నిజాయితి - దురాశ

విశ్వనాథ్ ఎవరికో డబ్బు ఇవ్వాల్సి ఉంది. కాబట్టి బ్యాంక్ నుండి క్యాష్ విత్ డ్రా చేయడానికి వెళ్ళాడు. విత్ డ్రా స్లిప్ లో 1,00,000 అని వ్రాసి రెండు వైపులా సంతకం చేసి ఇచ్చాడు. ఇతడే విశ్వనాథ్ అనేది ఖచ్చిత పరచుకున్న క్యాషియర్ డబ్బు ఇచ్చేశాడు.

క్యాషియర్ ఇచ్చిన డబ్బును అక్కడే పక్కన నిలబడి లెక్కిస్తే అందులో 1,00,000 రూపాయలకు బదులు 1,20,000 ఉన్నాయి. విశ్వనాథ్ క్యాషియర్ ముఖాన్ని ఒకసారి చూశాడు. ఇదేమీ తెలియనట్లుగా అతడు మరొక వ్యవహారం లో నిమగ్నమై ఉన్నాడు.

విశ్వనాథ్ మెల్లిగా డబ్బును బ్యాగ్ లో పెట్టి అక్కడినుండి వెళ్ళిపోయాడు.

నేను ఈ రకంగా చేసింది సరా? తప్పా? అనే ప్రశ్న ఆయన మనసును కొరకడం ప్రారంభమైంది.

ఒకసారి ఈ డబ్బును తిరిగి ఇచ్చేయాలి అని మనసు చెబితే, మరొకసారి వేరే ఎవరికైనా నేను ఈ రకంగా ఎక్కువ డబ్బు ఇస్తే వాళ్ళు వెనక్కు ఇచ్చేవారా? అనే ప్రశ్న ఎదురైంది. ఎవరు ఇస్తారు. ఎవరూ ఇవ్వరు అని మనసు చెప్పింది. కాబట్టి ఇవ్వాల్సిన అవసరం లేదు అని విశ్వనాథ్ తీర్మానించుకున్నాడు.

కాసేపటికే మళ్ళీ డబ్బు గురించే ఆలోచన. క్యాషియర్ ఇపుడు ఈ డబ్బును తన చేతినుండి కట్టాల్సి వస్తుంది. అతడి ఆర్థిక పరిస్థితి ఎలా ఉందోననే ఆలోచన వచ్చింది.

మరో క్షణంలో, బ్యాంక్ వారికి మంచి జీతం వస్తుంది, ఉండనీలే, అదృష్టం కొద్దీ లభించిన డబ్బును ఎందుకు ఇవ్వాలి అన్నది మనసు.

బ్యాంకులో పెద్ద మొత్తంలో డబ్బు డ్రా చేసేవారు తక్కువమంది. కాబట్టి నాకు ఎక్కువ మొత్తం డబ్బు ఇచ్చామనేది వారికి తెలిసిపోతే, నన్నే అడిగితే ఎలా అన్న ఆందోళన మొదలైంది.

అయితే, ఒకసారి నా చేతికి డబ్బు వస్తే అది నాదే గదా అని మనసు మరొక దిశలో ఆలోచించింది. ఇలా అనేక సార్లు జరిగి సాయంత్రం నాలుగు గంటలు దాటింది.

అపుడు మరొకసారి ఆలోచించాడు విశ్వనాథ్. అపుడు మనసు ఇతరుల తప్పు కారణంగా లాభం పొందడం సరి కాదు. ఈ 20,000 రూపాయలు నా నిజాయితీకి ఎదురైన ఒక పరీక్ష అంతే . ఇందులో గెలవాలా,? ఓడాలా ?అన్నదే ముఖ్యం అన్నది. దాంతో ఒక క్షణమూ ఆలోచించకుండా విశ్వనాథ్ బ్యాంక్ కు పోయాడు.

అక్కడ క్యాషియర్ తల మీద చేతులు పెట్టుకుని కూర్చొని ఉన్నాడు. చెమటలు పట్టి ఉన్నాయి. డబ్బును కౌంటర్ లో పెట్టి విషయం చెప్పాడు విశ్వనాథ్. క్యాషియర్ ఆ డబ్బును గుండెలకు హత్తుకుని కళ్ళలో నీరు నింపుకున్నాడు.

మీరు ఈ డబ్బు తెచ్చి ఇవ్వకపోతే నేను చాలా ఇబ్బంది పడేవాడిని. ఈరోజు పెద్ద మొత్తాలకు సంబంధించిన డ్రా లు జరిగాయి. కాబట్టి ఎవరికి ఎక్కువ మొత్తం వెళ్ళిందనేది తెలియడం లేదు.

మీరు తెచ్చి ఇవ్వకపోయుంటే నా జీతంలో నుండి దాన్ని వసూలు చేసేవారు. ఇప్పటికే పిల్లల స్కూలు ఫీజులకు అప్పు చేశాను. ఇపుడు ఈ మొత్తమూ కట్టాల్సివచ్చి ఉంటే చాలా ఇబ్బంది అయ్యేది. థ్యాంక్స్ సర్. పది నిమిషాలలో పని ముగించి వస్తాను. కలసి కాఫీ త్రాగుదాం అన్నాడా క్యాషియర్.

అపుడు విశ్వనాథ్ ' అదేమీ వద్దు. నేనే మీకు పార్టీ ఇస్తాను. అవసరమైతే మనమిద్దరమూ మన భార్యలనూ పిలుద్దాం' అన్నాడు.

క్యాషియర్ కు ఆశ్చర్యం. మీరెందుకు పార్టీ ఇవ్వాలి, నేను కదా ఇవ్వాల్సింది అన్నాడు.

అపుడు విశ్వనాథ్ మీరు 20,000 ఎక్కువగా ఇచ్చినందున ఈ రోజు నేనెంత దురాశాపరుడిని? అనేది నాకు తెలిసొచ్చింది. చివరకు నేను ఈ దురాశను వదలి వేయగలను అన్నది కూడా ప్రూవ్ అయింది. అటా ఇటా అనే గందరగోళం నుండి నేను గెలిచాను. ఇలాంటి అవకాశం ఇచ్చింది మీరు. అందుకు కృతజ్ఞతగా ఈ పార్టీ అన్నాడు.

ఇలా కూడా ఆలోచించవచ్చా? అని అవాక్కయ్యాడు క్యాషియర్.

నేటి సమాజానికి ఈ నీతి కథ అవసరం ఎంతో ఉంది.. easy money కి ఆశపడే వారు ఎక్కువగా వున్నారు.. నీతి గా ఆలోచించేవారి సంఖ్య తగ్గింది.

మనిషి చెడు ఆలోచన ల్లోంచి బయట పడాలి. మంచినే ఎన్నుకోవాలి. మనిషి గా పుట్టినందుకు మనం చేయవలసింది అదే. అలా చెయ్యకపోతే, పైన పరమాత్మ అక్కడ పనిషమెంట్ యిస్తాడు. అది మరువ వద్దు.

చేసిన ప్రతీ పనికీ కర్మ ఫలం వుంటుంది. అది తప్పదు.


VASTU HOUSING FINANCE

**వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్**

యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "A" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (పశ్చిమ), ముంబై 400015. మహారాష్ట్ర. CIN నంబర్: U65922MH2005PLC272501

**2002 సెక్యూరిటేషన్ చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీస్**

ఇందుమూలంగా, వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ దాని ప్రధాన కార్యాలయం ముంబై ద్వారా, కింది రుణగ్రహీతలు / హామీదారులకు నోటీసు జారీ చేసింది. తనఖాదారులు VHFCL నుండి పొందిన క్రెడిట్ సౌకర్యాల యొక్క అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ చేసారు మరియు తనఖా పెట్టిన ఆస్తులు నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్‌గా మారాయని అన్నారు. సెక్యూరిటైజేషన్ మరియు సెక్షన్ 13(2) ప్రకారం వారికి నోటీసులు జారీ చేయబడ్డాయి. ఫైనాన్షియల్ అస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 ప్రకారం వారు చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు పంపినా అందించబడకుండా నోటీసులు తిరిగి వచ్చిన కారణంగా వారికి పబ్లిక్ నోటీసు ద్వారా తెలియజేయడం జరిగింది.

| రుణగ్రహీత పేరు, సహ రుణగ్రహీత మరియు లోన్ A/c నెం. | తేదీ మరియు మొత్తం సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు | తనఖా పెట్టిన ఆస్తి వివరణ |
| --- | --- | --- |
| అపర్ణ ఎం.ఎ(దరఖాస్తుదారు) కొణగళ్ల వెంకట శంకర సూర్యనారాయణ కో-దరఖాస్తుదారు), కొణగళ్ల అచ్యుతాంబ (గ్యారంటర్)<br>హెచ్ఎల్0000000140950 | 20-మే-24/ 15-మే-24 తదుపరి దానిపై వడ్డీ మరియు ఛార్జీలు ప్రకారం రూ.6281381/- | కొత్త డోర్ నెం. 22/1/38, పాత డోర్ నెం 1-1-55,ఎస్.నెం. 358/1, బ్లాక్ నెం.1, వార్డు నెం.1, అసెస్‌మెంట్ నం. 9, బొంతువారి వీధి, నర్సీపట్నం రెవెన్యూ గ్రామం మరియు మున్సిపాలిటీ, నర్సీపట్నం మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్, 531116, మొత్తం పునాది విస్తీర్ణం 2251 sft, భూమి 190.19 చ.గ. ఉత్తరం- బొంతు సత్యనారాయణ ఇల్లు, దక్షిణం - పంచాయతీ రోడ్డు, తూర్పు - బొంతు దేముడు ఇంటి గోడ, పడమర - బొంతు రాజేశ్వరి ఇల్లు. |

సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం, ప్రత్యామ్నాయ సర్వీస్ ఆఫ్ నోటీసు ప్రకారం ఈ చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎవరికి వర్తిస్తే వారు) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు బకాయి చెల్లింపులు చేయాలని సూచించారు, విఫలమైతే ఈ నోటీసు తేదీ జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

పైన పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన వారికి తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేయడమైనదని దయచేసి గమనించగలరు.

తేదీ : 21.06.2024
స్థలం: విశాఖపట్నం

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్


## మంచానికే పరిమితమైన స్త్రీ కి చక్రాల కుర్చీ అందజేత



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): నడవలేని స్థితి లో ఉండి మంచానికి పరిమితమైన ఓ స్త్రీకి శారదా హెల్పింగ్ హాండ్స్ సంస్థ గురువారం చక్రాల కుర్చీని సమాకూర్చింది. భీమిలి జోన్ 2 వ డివిజన్ చిల్లపేట కు చెందిన ఎరుసు లక్ష్మి దీన గాధను తెలుసుకొన్న స్థానిక సంఘ సేవకుడు శ్రీనివాసరెడ్డి గంటా హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకురాలు గంటా శారదా దృష్టికి తీసుకురాగ ఆమె వెంటనే స్పందించి చక్రాల కుర్చీని సమాకూర్చారు. దాన్ని గురువారం వెంపాడ శ్రీనివాసరెడ్డి, నీలాపు శంకర్ రెడ్డి లక్ష్మి ఇంటికి వెళ్లి ఆమెకు చక్రాల కుర్చీని అందజేశారు. కార్యక్రమం లో చిల్ల ఎర్రయ్య రెడ్డి సాయి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మపాలలో రైతులకు సబ్సిడీపై వరి విత్తనాల పంపిణీ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోనితుమ్మపాల గ్రామంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై వరి విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎంపీటీసీ చదరం నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కొనేదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుం దని నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత తుమ్మపాల గ్రామంలో రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తుమ్మపాల మాజీ సర్పంచ్ కర్రి బాబి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సత్యవతి, తుమ్మపాల సర్పంచ్ పెంట నాయుడు, జనసేన ప్రముఖ నాయకులు బొడ్డపాటి రామ్ కుమార్, తెలుగుదేశం నాయకులు రాపెటి రామ్ కుమార్, జనసేన యువనాయకులు పీలా విశ్వేశ్వరరావుఅన్నారు .ఈ ప్రభుత్వం రైతులకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు మండల వ్యవసాయ అధికారి రంగాచారి మాట్లాడుతూ అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు రైతులకు అందరికీ అవసరమైన మేర విత్తనాలు సిద్ధం చేసామని అన్నారు . ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు కొణతాల రమణబాబు సందిన సునీల్ ఎంపీటీసీలు వార్డు మెంబర్లు అలాగే పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో యోగా దినోత్సవ వేడుకలు



చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్స్ , ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఇన్స్ట్రక్టర్ ఏ శ్రీనివాసరావు కూడా మాట్లాడారు.

## అయ్యన్న పాత్రునికి శుభాకాంక్షలు తెలిపిన అనకాపల్లి టిడిపి నేతలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, చింత కాయల అయ్యన్నపాత్రుడు ని వారు స్వగృహంలో అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్గా నియమితులైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర, విశాఖ అర్బన్ జిల్లా కార్యదర్శి పోలవరపు త్రినాథ్, అర్బన్ జిల్లా కార్యదర్శి బొద్దపు ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకులు నానాజీ, గొల్లవల్లి నూకరాజు, పోలవరపు ప్రసాద్, ఎల్లపు శ్రీనివాసరావు, వేగి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూళ్లపై మండిపాటు



చోడవరం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అధిక ఫీజు వసూలు చేస్తూ పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో చోడవరం ఎంఈఓ కి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ చోడవరం ప్రాంతంలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్నారన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ను ఇస్తున్నదని తెలుగుదేశం పార్టీ కి చెందిన జీవీఎంసీ 3 వ డివిజన్ కార్పొరేటర్ గంటా అప్పలకొండ అన్నారు. 3 వ డివిజన్ పరిధి స్థానిక జీవీఎంసీ నెహ్రు ఉన్నత పాఠశాల, మహాత్మా గాంధీ ప్రాథమికోన్నత పాఠశాలలోను విద్యార్థులకు గురువారం ఆమె విద్యాకానుక కిట్లను అందజేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ప్రభుత్వ పాఠశాల లోను మెరుగైన విద్యా ప్రమాణాలతో బోధన తరగతులకు శ్రీకారం చుడుతున్నారని ఆమె అన్నారు.గతం లో చంద్రబాబు హయాంలో డిజిటల్ క్లాస్, మోడల్ క్లాస్ రూమ్స్ తో పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించారని ఆమె అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ 2014-19 మధ్య కాలం లో విద్యా శాఖ మంత్రిగా పని చేసిన గంటా శ్రీనివాసరావు నియోజక వర్గం లో ప్రభుత్వ పాఠశాలలను రోల్ మోడల్ గా తీర్చి దిద్దారని ఆయన అన్నారు. కార్యక్రమం లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంతోష్, టి వి సతీష్ కుమార్, ఎం సూర్య మహేశ్వరరావు, టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్, కొక్కిరి అప్పన్న, కనకల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో నేను బడికి పోతా



చోడవరం, (విశాఖ సమాచారమ్): విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ప్రభుత్వ బడులలో విద్యార్థులు సంఖ్యను పెంచేందుకు విద్యాశాఖ చేపట్టిన కార్యక్రమాల భాగంగా చోడవరం మండలంలో "నేను బడికి పోతా" కార్యక్రమం ప్రారంభించారు. దీనిలో భాగంగా శనివారం చోడవరం మండల విద్యాశాఖాధికారులు యన్. జయలక్ష్మి, కె. సింహాచలం ఆధ్వర్యంలో గజపతినగరం , అంబేరుపురం గ్రామాలలో విద్యార్థులతో ర్యాలీ మానవ హారం కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ బడుల అవశ్యకతను తెలియజేశారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్వతీపురం ఎమ్మెల్యేగా గెలుపొందిన బోనెల విజయ్ చంద్రను ఆయన కార్యాలయంలో అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈ.వి నాయుడు, జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్వీస్ కుమార్, నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఈవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డియ్యే కూటమి అభ్యర్థులను గెలిపించమని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపును బాధితులు అందరూ పెద్ద ఎత్తున ఎన్డియ్యే కూటమి అభ్యర్థులను గెలిపించుకొని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఇక రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుని సాధ్యమైనంత త్వరగా అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినందుకు ఎన్డియ్యే కూటమికి ధన్యవాదాలు తెలిపి సాధ్యమైనంత త్వరగా అగ్రిగోల్డ్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించగా అగ్రిగోల్డ్ సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అసోసియేషన్ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గెంబలి శ్రీనివాసరావు, సాలాపు అనంతరావు, నాయకులు ఎల్లంకి శ్రీనివాసరావు, బాసిగాన వెంకటరమణ (చిరు), ఎం. శ్రీరాములు, ఎస్. గౌరిశంకర్రావు, తులసి మాస్టార్, ఇజ్జురోతు శ్రీను తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు మాదక ద్రవ్యాల పట్ల అవగాహన సదస్సు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ , జిల్లా ఎన్ఫోర్స్మెంట్ ఇంచార్జ్, సెబ్ బి.విజయ భాస్కర్ ఆదేశాలతో జూన్ 26 వ తేదీన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దినోత్సవం సందర్భంగా యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ ను ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ కె.జై సింహ చౌదరి, అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ , డి.శైలజ రాణి ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణం శ్రీ కన్య జూనియర్ కాలేజీ వద్ద విద్యార్థులకు మాదకద్రవ్యాలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమంలో సెబ్ ఇన్స్పెక్టర్ డి.అనిల్ కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ , జి.శ్రీనివాసరావు ఎన్ఫోర్స్మెంట్ కానిస్టేబుల్స్ నాయుడు, వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రతిరోజూ పెరుగు తింటే ఏం జరుగుతుంది



కొందరికీ పెరుగు అంటే ఇష్టం ఉండదు. మరికొందరికీ మొత్తం అన్నం తిన్నాక ఒక్క ముద్ద పెరుగన్నం తిననిదే తృప్తిగా అనిపించదు. నిజానికీ పెరుగు తినడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

**పెరుగులోని పోషకాలు:** రోజూ పెరుగు తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పెరుగులో ప్రొటీన్స్, కాల్షియం, విటమిన్లు, మినరల్స్ ఇలా శరీరానికి అవసరమైన పోషకాలు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ కూడా ఎముకలకి చాలా మంచిది.

**గుండె ఆరోగ్యం:** పెరుగులో కొవ్వు తక్కువగా ఉంటుంది. గుడ్ కొలెస్ట్రాల్ ఉంటుంది. ఇందులోని కొవ్వు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. పెరుగులోని ప్రొటీన్స్ అతిగా తినడాన్ని తగ్గిస్తుంది. కాబట్టి బరువు కూడా తగ్గుతారు. ఇక ఇందులోని కాల్షియం తలనొప్పి తగ్గిస్తాయి.

**ఎముకల బలానికి:** ముందుగా చెప్పుకున్నట్లుగానే పెరుగులో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఎముకలు, దంతాలకు చాలా మంచిది. అదే విధంగా ఇమ్యూనిటీ పెంచడంలో పెరుగు చాలా మంచిది. పెరుగులోని ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి.

**జీర్ణ సమస్యలు:** కొంతమందికి గుండెల్లో మంట, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి చాలా సమస్యలు వస్తాయి. వీటి కారణంగా చాలా ఇబ్బంది పడతారు. అలాంటి వారు రెగ్యులర్‌గా పెరుగు తింటే సమస్య తగ్గుతుంది. పెరుగులోని ప్రొబయోటిక్స్ జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. ఇది అసిడిటీ, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు దూరమవుతాయి.

**చర్మ ఆరోగ్యం:** పెరుగు తినడం వల్ల వరీర ఆరోగ్యమే కాదు.. చర్మ ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. ఇందులోని ప్రోటీన్స్, విటమిన్లు, మినరల్స్ చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. చర్మం మెరిసేలా చేస్తుంది. కాబట్టి, రెగ్యులర్గా పెరుగు తినడం మంచిది.

**ఇలా తినొద్దు:** అదే విధంగా, పెరుగుని ఫ్రిజ్‌లో పెట్టినప్పటికీ అది ఒకట్రెండు రోజుల కంటే ఎక్కువగా ఉంచి తినొద్దు. దీని వల్ల కొన్నిసార్లు కడుపు నొప్పి వస్తుంది. మీకు అలర్జీ ఉన్నా కూడా తినకూడదు. దీని వల్ల అలర్జీ పెరుగుతుంది. పుల్లని పండ్లతో కలిపి అసలు తినొద్దు.

# హై బిపికి కరివేపాకు వైద్యం



కరివేపాకు భారతీయ వంటకాలలో సాధారణంగా ఉపయోగించే ఒక ప్రసిద్ధ వంటగది పదార్థం. ఆహారానికి రుచి మంచి సువాసనను జోడించడమే కాకుండా, ఈ సాధారణ ఆకులు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి.

వాటిలో ఒకటి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మరియు అధిక రక్త పోటును తగ్గించడం. కరివేపాకు రక్తపోటుపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని చాలా మందికి తెలియదు. ఈ ఆకులు యాంటీహైపెర్టెన్సివ్ లక్షణాలను కలిగి ఉన్నాయని నమ్ముతారు.

అధిక రక్తపోటుతో బాధపడే వారికి కరివేపాకులను ఆహారంలో చేర్చుకోవడం ఎంత మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.

**పొటాషియం అధికంగా ఉంటుంది:** కరివేపాకు పొటాషియం యొక్క మంచి మూలం, ఇది రక్త పోటును నియంత్రించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పొటా షియం సోడియం యొక్క ప్రభావాలను ఎదుర్కోవటానికి సహాయ పడుతుంది.

కరివేపాకు వంటి పొటాషియం-రిచ్ ఫుడ్స్ తీసుకోవడం ద్వారా, మీరు మీ శరీరంలో ఎలక్ట్రోలైట్స్ యొక్క ఆరోగ్యకరమైన బ్యాలెన్స్‌ను నిర్వహించడంలో సహాయపడవచ్చు, ఇది తక్కువ రక్తపోటుకు దారితీస్తుంది. గుండెను కూడా రక్షిస్తుంది.

**యాంటీఆక్సిడెంట్ లక్షణాలు:** కరివేపాకులో ఫ్లేవనాయిడ్స్ మరియు పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయ పడతాయి. ఇది రక్తనాళాల నష్టం మరియు వాపుకు దోహదం చేస్తుంది, ఈ రెండూ అధిక రక్తపోటుతో సంబంధం కలిగి ఉంటాయి.

**శోథ నిరోధక ప్రభావాలు:** దీర్ఘకాలిక మంట అధిక రక్తపోటుతో ముడిపడి ఉంది. కరివేపాకులో యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు ఉన్నాయి, ఇవి రక్త నాళాలలో మంటను తగ్గించడంలో మరియు పని తీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

**రక్తపోటును తగ్గించడానికి కరివేపాకును ఎలా ఉపయోగించాలి?**

రుచి కోసం కూరలు మరియు సూప్‌లలో తాజా లేదా ఎండిన కరివేపాకులను జోడించండి.

వాటిని అన్నం, వేపుడు, సాంబార్ వంటకాలకు లేదా మాంసాహార వంటకాలకు గార్నిష్‌గా ఉపయోగించండి.

కరివేపాకు టీ తయారు చేయండి లేదా ఎండిన కరివేపాకులను వేడి నీటిలో ఉడికించి ఆ రసాన్ని వడగట్టి తాగండి.

కరివేపాకు చట్నీ చేయడానికి చాలా సులభమైన మరియు రుచికరమైన మార్గం.

పచ్చికరివేపాకును ఎండబెట్టి, ఎండు మిర్చి వెల్లుల్లి, ఉప్పు, కరివేపాకు దోరగా వేయించి పొడి చేసి పెట్టుకుని రెగ్యులర్‌గా అన్నంలో నెయ్యి వేసుకుని తింటే బిపి కంట్రోల్ అవుతుంది.

# ముఖానికి నెయ్యి రాసుకుంటే ఏమౌతుంది



ప్రాచీన కాలం నుంచి భారతీయుల జీవితంలో నెయ్యి ఒక భాగం. భోజనంలో మరియు పూజలలో నెయ్యి భారతీయ జీవన విధానంతో చాలా ముడిపడి ఉంది. ఆయుర్వేదం ప్రకారం, నెయ్యి శరీరాన్ని పోషించే ముఖ్యమైన పదార్థం. ఇది సానుకూల ఆహారంగా పరిగణించబడుతుంది. శరీరంలోని హీట్ ఎలిమెంట్స్ ను బ్యాలెన్స్ చేసే సులువుగా శోషించబడే కొవ్వులలో ఇది ఒకటి.

నెయ్యి మీకు ఆరోగ్య ప్రయోజనాలను మాత్రమే కాకుండా సౌందర్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. మీరు చర్మాన్ని మెరుగుపరచడానికి మరియు చర్మ సమస్యలకు చికిత్స చేయడానికి నెయ్యిని ఉపయోగించవచ్చు.

**నల్ల మచ్చలను తొలగిస్తుంది** : మీ కళ్ల కింద నల్లటి వలయాలు మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాయా? అలాంటప్పుడు దానికి నెయ్యి సరైన పరిష్కారం. మీ కంటి కింద ఉండే క్రీమ్‌లు మరియు సీరమ్‌లకు ప్రత్యామ్నాయంగా నెయ్యిని ప్రయత్నించండి. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు కనురెప్పల మీద, కళ్ల కింద నెయ్యి రాయాలి. ఉదయం శుభ్రమైన నీటితో కడగాలి. మీరు కొద్ది రోజుల్లోనే అద్భుతమైన ఫలితాలను చూస్తారు.

**డార్క్ పెదాలకు** : నల్లటి పెదవులు మీ ముఖ సౌందర్యాన్ని పాడు చేస్తున్నాయా? నెయ్యిలో పరిష్కారం ఉంది. మీ చేతివేళ్లపై నెయ్యి చుక్క రాసి పెదవులపై మసాజ్ చేయండి. రాత్రంతా అలాగే వదిలేయండి. మరుసటి రోజు ఉదయం మీ పెదవుల మార్పును మీరు చూడవచ్చు.

**పొడి చర్మం కోసం** : మీరు పొడి చర్మంతో బాధపడుతుంటే, నెయ్యి మిమ్మల్ని రక్షించడానికి సహాయపడుతుంది. మృదువుగా మరియు నునుపైన చర్మం కోసం స్నానం చేసే ముందు కొంచెం నెయ్యి వేడి చేసి మీ శరీరానికి అప్లై చేయండి. ముఖం పొడిబారినట్లయితే నెయ్యి నీటిలో కలిపి చర్మంపై మసాజ్ చేయాలి. 15 నిమిషాల తర్వాత కడిగేయాలి. తక్కువ వినియోగంతో మంచి ఫలితాలు కనిపిస్తాయి.

**డల్ స్కిన్‌కి** : నెయ్యిని ఉపయోగించి డల్ స్కిన్ తొలగించి అందమైన ముఖాన్ని పొందవచ్చు. నీరసమైన మరియు నిర్జీవమైన చర్మాన్ని పునరుద్ధరించడానికి మీ ఫేస్ ప్యాక్‌లో నెయ్యిని ఉపయోగించండి. పాలు, సముద్రపు పిండిలో నెయ్యి కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని మీ ముఖం మరియు మెడకు అప్లై చేసి 20 నిమిషాల తర్వాత కడిగేయండి.

**చందనం + పసుపు + నెయ్యి:** మీ చర్మం చాలా పొడిగా మరియు కఠినమైనదిగా అనిపిస్తే, ఈ మాస్క్ మీకు సహాయం చేస్తుంది. ఈ ముసుగు నిర్జలీకరణ చర్మం కోసం ఒక నివారణ. ఫేస్ మాస్క్ చేయడానికి, కొద్దిగా గంధపు పొడి, పసుపు మరియు నెయ్యి బాగా మిక్స్ చేసి మందపాటి పేస్ట్ లా చేసి మీ ముఖానికి అప్లై చేయండి. కొద్దిసేపటి తర్వాత నీళ్లతో బాగా కడగాలి.

**శెనగ పిండి + నెయ్యి:** ఈ మాస్క్ చర్మాన్ని మృదువుగా మరియు తాజాగా మార్చడంలో సహాయపడుతుంది. మీరు చేయాల్సిందల్లా కొంచెం నెయ్యి మరియు శెనగపిండి లేదా బియ్యం పిండిని తీసుకొని పేస్ట్‌లా కలపండి. ఈ పేస్ట్‌ను మీ ముఖానికి అప్లై చేసి 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి.

**పాలు + నెయ్యి:** ఈ సులభమైన ఫేస్ మాస్క్‌ను సిద్ధం చేయడానికి మీకు కావలసిందల్లా కొన్ని ఎర్ర పప్పులు, పాలు మరియు నెయ్యి. పాలు ఒక అద్భుతమైన క్లెన్సర్ మరియు ముఖాన్ని కాంతివంతంగా మరియు తెల్లగా మార్చడంలో సహాయపడుతుంది. నట్స్ చర్మానికి అద్భుతాలు చేస్తాయి, మృత చర్మ కణాలను తొలగించి, ఛాయను మెరుగు పరుస్తాయి. గింజలను గ్రైండ్ చేసి నెయ్యి, పాలు కలిపి ముఖానికి పట్టించి కాసేపటి తర్వాత కడిగేయాలి.

**తేనె + నెయ్యి:** అనారోగ్యకరమైన జీవనశైలి తరచుగా చర్మం యొక్క అకాల వృద్ధాప్యానికి దారితీస్తుంది. అకాల చర్మం వృద్ధాప్యాన్ని నివారించడానికి, మీరు ఈ ఫేస్ మాస్క్‌ని ఉపయోగించవచ్చు. మీకు కావలసింది పాలు, తేనె మరియు నెయ్యి. ఈ పదార్థాలను కలిపి మీ ముఖానికి అప్లై చేయండి. 25 నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్ ముడతలు, మచ్చలు మరియు ఫైన్ లైన్లను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది చర్మ స్థితి స్థాపకతను కూడా మెరుగుపరుస్తుంది.

# డయాబెటిస్‌కు చెక్ పెట్టే జామ, కొబ్బరి నీళ్ల మిశ్రమం



జీవితంలో ఒక్కసారి డయాబెటిస్‌కి గురైతే జీవితాంతం మందులు వాడాల్సిందే! ఇప్పటి వరకు ప్రపంచంలో ఎక్కడ దీనికి చికిత్సని లేదు. శరీరంలో ప్లీహ గ్రంథి నుండి తగినంత ఇన్సులిన్‌ను తయారవ్వనపుడు డయాబెటిస్ కలుగుతుంది. దీని కారణంగా రక్తపోటు నియంత్రణలో లేకుండా పోతుంది మరియు కణాలలో నిల్వ చేయబడదు. డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు వారి ఆహారపు అలవాట్లపై శ్రద్ధ వహించకపోతే అనేక ఇతర వ్యాధుల బారిన పడే ప్రమాదం పెరుగుతుంది. కావున సరైన డైట్‌ని ఎంచుకొని నిరంతరం ఆ డైట్‌ని అనుసరించడం అవసరం.

**డయాబెటిస్ రోగులు తాగవలసిన డ్రింక్స్** : కొన్ని స్పెషల్ డ్రింక్ తాగడం వల్ల డయాబెటిస్ కలిగిన వారికి వారి రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల బరువు పెరగడం, గుండె సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గుతుందని భారతదేశ ప్రముఖ పోషకాహార నిపుణులు నిఖిల్ వాట్స్ తెలిపారు.

**జామకాయ, కొబ్బరి నీళ్ల వల్ల కలిగే లాభాలు** : డయాబెటిస్ ఉన్నవారికి జామకాయ మరియు కొబ్బరి నీళ్లతో ఒక డ్రింక్‌ని తయారు చేయవచ్చు. కాలంతో సంబంధం లేకుండా ఇది ప్రతి కాలంలో ఉపయోగకరం. జామకాయ మరియు కొబ్బరి నీళ్ల వల్ల కలిగే లాభాలు అందరికి తెలిసిందే. కానీ,ఈ రెండిటిని కలిపి చేసే డ్రింక్ డయాబెటిస్ వంటి వ్యాధులపై ఎంతో ప్రభావాన్ని చూపిస్తుంది.

**డయాబెటిస్ వ్యాధిపై కొబ్బరి నీళ్ల ప్రభావం** : కొబ్బరి నీళ్లలో అధికంగా ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇది శరీరంలో pH స్థాయిని సమతుల్యం చేయటమే కాకుండా జీవక్రియను కూడా మెరుగుపరుస్తుంది. కొబ్బరిలో సహజమైన చక్కరలు లభిస్తాయి, అలాగే కొబ్బరి ఫైబర్ మరియు ప్రొటీన్ యొక్క గొప్ప మూలం. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. దీని కారణంగా చెడు కొలెస్ట్రాల్ కూడా నియంత్రించ బడుతుంది మరియు మధుమేహం వ్యాధి నుండి తాత్కాలికంగా ఉపశమనాన్ని కలిగిస్తుంది కలిగిస్తుంది.

**రక్తపోటుని నియంత్రించే జామ:** జామపండులో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. డయాబెటిక్ వారు తీసుకునే డైట్ లో ఇది తప్పనిసరి. ఇందులో సోడియం, కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి. అలాగే పొటాషియం మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. కావున, ఇది రక్తంలో చక్కెర స్థాయిని సులభంగా నియంత్రించడంలో సహాయపడుతుంది.

**జామకాయ - కొబ్బరి నీళ్ల తయారీ:** ముందుగా 2 నుంచి 3 జామపండ్లను తీసుకొని తొక్క తీసి దానిని గ్రైండ్ చేసి వడకట్టి విత్తనాలను వేరు చేయాలి. తర్వాత ఆ జ్యూస్ లో ఒకటి లేదా ఒకటిన్నర కప్పుల కొబ్బరి నీళ్లు పోసి కలిపి అందులో నిమ్మరసం మరియు ఒక చెంచా అల్లం పేస్ట్‌ని కలపాలి. రుచి కోసం అయితే కొన్ని తులసి ఆకులను మెత్తగా దంచి పైన అలంకరించి తీసుకోవాలి.

# ఉదయాన్నే రాగిపిండితో ఈ బ్రేక్‌ఫాస్ట్ చేసి తింటే చాలా మంచిది



రాగుల్లో ఎన్నో అద్భుత పోషకాలు ఉన్నాయి. వీటిని తినడం వల్ల ఎముకలు, జుట్టు, చర్మం, ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. అయితే, వీటిని ఎలా తినాలో తెలియదు చాలా మందికి. వీటిని మనం బ్రేక్‌ఫాస్ట్‌లో తింటే చాలా మంచివి. దీంతో రోజుకి కావాల్సిన శక్తి లభిస్తుంది. చాలా సమస్యలు దూరమవుతాయి.

**బ్రేక్‌ఫాస్ట్**.. బ్రేక్‌ఫాస్ట్ చాలా ముఖ్యమైన మీల్. ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ చేసుకుని తింటే రోజంతా ఎనర్జిటిక్‌గా ఉంటారు. అందుకే, బ్రేక్‌ఫాస్ట్ మానొద్దు. దీనిని తినడం వల్ల చాలా ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి షుగర్, హైబీపి, గుండె జబ్బులని కూడా కంట్రోల్ చేయొచ్చు. బ్రేక్‌ఫాస్ట్ మానేస్తే టైప్ 2 డయాబెటిస్ రిస్క్ పెరుగుతుంది.

**రాగులు**.. ఇతర ధాన్యాలతో పోలిస్తే రాగుల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో అమైనో యాసిడ్స్ ఉంటాయి. ఐసోలూసిన్, మెథియోనిన్, ఫెనిలాలనైన్, కాల్షియం, పొటాషియంలతో పాటు ఐరన్ కూడా పుష్కలంగా ఉంటుంది. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నవారికి రాగులు చాలా మంచివి. రాగుల్లో విటమిన్ బి6, ఫోలిక్ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో డైటరీ ఫైబర్, ఫైబర్, పాలీఫెనాల్స్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ డయాబెటిక్, యాంటీ మైక్రోబయల్ గుణాలు కూడా ఉన్నాయి. రాగులతో మంచి బ్రేక్‌ఫాస్ట్ పాలప్పం చేసుకుని తినడం మంచిది. అదెలానో తెలుసుకోండి.

**పాలప్పంకి కావాల్సిన పదార్థాలు..**

అరకప్పు రాగిపిండి, అరకప్పు గోధుమపిండి, 6 టేబుల్ స్పూన్ల కొబ్బరి తురుము, 5 టేబుల్ స్పూన్ల బొంబాయి రవ్వ, 5 టేబుల్ స్పూన్ల బియ్యం, 1 టీ స్పూన్ ఉప్పు, అరకప్పు నీరు, 1 టీ స్పూన్ ఈస్ట్, 2 టేబుల్ స్పూన్ల పంచదార.

**తయారీ విధానం..**

ముందుగా ఓ గిన్నె తీసుకుని అందులో ఈస్ట్ తప్పా మిగతా పదార్థాలన్ని బాగా కలపండి. అందులోనే ఒకటిన్నర కప్పుల నీరు పోసి బాగా మెత్తగా కలుపుకోవాలి. 2 నిమిషాల పాటు మెత్తగా కలుపుకుని మరో గిన్నెలో ఈస్ట్ తీసుకుని అందులో నీరు, పంచదార కలపండి. గోరువెచ్చని నీటిలో ఈస్ట్ కలపండి. ఇప్పుడు ఇందులో కలపిని నీరు పోసి మరికాసేపు కలపండి. దీనిని 20 నుంచి 30 నిమిషాల పాటు అలానే ఉంచండి. తర్వాత బాగా పులిసిన పిండిన పాలప్ప పాన్‌లో వేసి కాల్చి తినడమే.

# గోంగూర తింటే ఈ సమస్యలన్నీ దూరం



ఆకుకూర ఆరోగ్యానికి చాలా మంచిది. అందులో ఇప్పుడు గోంగూరని చాలా మంది ఇష్టంగా తింటారు. ఈ ఆకుకూరతో పప్పు, పచ్చడి, గోంగూర రైస్ అంటూ ఎన్నో రకాలు చేసుకుని తింటారు. దీని వల్ల లాభాలు చాలా ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**గోంగూర పచ్చడి ఎలా తయారు చేయాలి?**

**గోంగూరలోని పోషకాలు:** గోంగూరలో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి 1, విటమిన్ బి2 , విటమిన్ బి 9, మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, ఐరన్, రైబోఫ్లేవిన్, కెరోటిన్‌లు ఉన్నాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కాబట్టి, వారంలో రెండు సార్లైనా గోంగూర తింటే చాలా మంచిది.

**క్యాన్సర్ ప్రమాదం:** ఇందులోని క్లోరోఫిల్స్ క్యాన్సర్ కణాల పెరుగుదలని కూడా కంట్రోల్ చేస్తాయి. కాబట్టి, ఈ గోంగూరని హ్యాపీగా తినొచ్చు. దీనిని పులిహోరలా చేసి తినొచ్చు, పచ్చడి, పప్పు ఎలా అయినా తినొచ్చు.

**ఎముకల ఆరోగ్యం:** ఇందులో మెగ్నీషియం, ఫాస్పరస్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారుస్తుంది. అంతేకాదు, ఈ గోంగూరని తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది. దీంతో డ్యామేజ్ అయిన హెయిర్ ఆరోగ్యంగా నిగనిగలాడుతుంది.

**బీపి తగ్గడం:** గోంగూరలో పొటాషియం, మెగ్నీషియం ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల హైబీపిని తగ్గిస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా తీసుకోవడం మంచిది.

**లివర్ హెల్త్:** గోంగూరలోని అద్భుత గుణాలు లివర్‌లో టాక్సిన్స్ తగ్గించి కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. అదెలా అంటే.. గోంగూరని నీటిని తాగడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీనిని తింటే లివర్ డీటాక్స్ అవుతుంది. చాలా సమస్యలు దూరమవుతాయి.

**రక్తహీనత:** సోడియం, ఫాస్పరస్, క్లోరోఫిల్స్, ఐరన్ ఎక్కువగా ఉంటాయి. బచ్చలికూరలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని మెరుగ్గా చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల ఐరన్ లోపం తగ్గుతుంది. కాబట్టి, రక్తహీనతతో బాధపడేవారు ఈ గోంగూరని హ్యాపీగా తినొచ్చు.

# నల్ల ద్రాక్ష వలన లాభాలు



శరీరాభివృద్ధికి, ఆరోగ్యంగా ఉండటానికి పండ్లు ఎంతో అవసరం. ఆరోగ్యాన్ని మెరుగుపరిచే వాటిలో నల్ల ద్రాక్ష కూడా ఒకటి. నల్ల ద్రాక్షని తినడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. నల్ల ద్రాక్ష మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ఉపయోగకరం. నల్ల ద్రాక్షలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ పండ్లు రక్తంలో చక్కెరను తగ్గించడంలో మరియు అనేక వ్యాధులను నివారించడంలో కూడా సహాయపడుతుంది.

మన దేశంలో దక్షిణాది రాష్ట్రాల్లో నల్ల ద్రాక్ష ఎక్కువగా కనిపిస్తుంది. ఈ పండ్లు ఎక్కువగా ఫిబ్రవరి నుండి ఏప్రిల్ నెలల మధ్య మార్కెట్‌లలో ఎక్కువగా లభిస్తాయి. నల్ల ద్రాక్షలో ఉండే రెస్వెరాట్రాల్ మరియు క్వెర్సెటిన్ గుండె ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయి.

**షుగర్ కంట్రోల్:** నల్ల ద్రాక్ష తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని తెలిసందే. దీన్ని తినడం వల్ల షుగర్ కూడా అదుపులో ఉంటుంది. నల్ల ద్రాక్షలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఈ ఫైబర్‌లు చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా, ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మరియు ఇన్సులిన్ ఉత్పత్తిని కూడా మెరుగు పరుస్తుంది, దీని వల్ల శరీరంలో చక్కెర జీర్ణం అవ్వడం ప్రారంభం అవుతుంది. అంతేకాకుండా చక్కెరని కూడా నియంత్రణలో ఉంచుతుంది. కానీ, నల్ల ద్రాక్షలను ఎక్కువగా తినటం వల్ల రక్తంలో చక్కెరను పెంచుతుంది.

**కంటి చూపులో మెరుగుదల:** డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల కంటి చూపుని మెరుగు పరచడంలో నల్ల ద్రాక్షలు సహాయపడతాయి. ఇటీవల విడుదలైన మీడియా నివేదికల ప్రకారం నల్ల ద్రాక్షలో రెటీనా ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లుటీన్, జియాక్సంతిన్ అనే కెరోటినాయిడ్లు ఉంటాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షించడంలో కూడా సహాయ పడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ కళ్లను లోపలి నుంచి ఆరోగ్యంగా ఉంచడంతో పాటు కంటి చూపును కూడా మెరుగుపరచడంలో సహాయ పడుతుంది.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోమని కేంద్ర ప్రభుత్వంతో ప్రకటన చేయించాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్టీల్‌ప్లాంట్‌కు స్వంతగనులు కేటాయించాలి. నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేస్తూ కేంద్రప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయించాలని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ రోజు జగదాంబ సిఐటియు ఆఫీస్‌లో సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ జరిగింది. ఈ ప్రైస్ మీట్‌లో సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్. జ్యోతీశ్వరరావు, కో-కన్వీనర్ కె.కుమార్‌మంగళం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అనే నినాదంతో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రంలోనూ, విశాఖలోనూ గత 1225 రోజులగా కార్మికులు, ప్రజలు పెద్దఎత్తున పోరాడుతున్నారన్నారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోమని ప్లాంట్ పూర్తిగా పరిరక్షిస్తామని చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్, భరత్, పల్లా శ్రీనివాస్, గాజువాక వద్ద మీటింగ్‌లో తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మద్దతుతో కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం నడుస్తున్నది. కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోమని, ప్రభుత్వరంగంలోనే కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వంతో ప్రకటన చేయించాలి. ఇప్పటికే బిపిసిఎల్‌ను ప్రైవేటీకరణ చేయబోమని పెట్రోలియం శాఖామంత్రి హరిదీప్‌పురి ప్రకటన చేసారు. కేంద్ర గనులు శాఖామంత్రి కిషన్‌రెడ్డి గారు క్యాపిటిమైనన్స్ స్టీల్‌ప్లాంట్‌కి కేటాయించకుండా స్టీల్‌ప్లాంట్ కూడా గనులు కోసం జరుగుతున్న వేలం పాటలో పాల్గొనవచ్చునని ప్రకటన చేయడం నీతిబాహ్యమైనది. ప్రైవేటురంగ పరిశ్రమలు లేకపోయిన గాలి జనార్ధనరెడ్డి లాంటి వారికి మైన్స్ కేటాయించడం దుర్మార్గం. విశాఖ స్టీల్‌ప్లాంట్ కేంద్ర ప్రభుత్వ సంస్థ. దేశంలో వున్న అన్ని స్టీల్‌ప్లాంట్స్‌కు స్వంత గనులు వున్నాయి. ఒక్క విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు మినహా. కావున తక్షణమే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు స్వంత గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము.

రాష్ట్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు చీపురుపల్లి, కింతాడ, గర్భాంలో ఉన్న గనుల లీజ్‌ను తక్షణం పునరుద్ధరించాలి. ప్లాంట్ ఉత్పత్తికి అవసరమైన అన్ని ముడిసరుకులను సరఫరా చేయాలి. స్టీల్‌ప్లాంట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇప్పటికీ 8,500మందికి ఉపాధి కల్పించలేదు. తక్షణం నిర్వాసితులందరికీ ఉపాధి కల్పించాలి. 2017లో జరిగిన నూతన వేతన ఒప్పందాన్ని స్టీల్‌ప్లాంట్ కార్మికులందరికీ వెంటనే వర్తింపచేయాలి. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను స్టీల్ ఆధారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్)లో విలీనం చేయాలి. స్టీల్‌ప్లాంట్ యధాస్థితికి తీసుకువచ్చేందుకు 5వేల కోట్ల రూ.లు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్‌గా ఇవ్వవలసినదిగా డిమాండ్ చేశారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ సిఎండి అథుల్‌భట్ కార్మికులకు, ప్లాంట్‌కు నష్టం చేసే విధానాలను అమలు చేస్తున్నారు. తక్షణమే వీరిని కేంద్ర ప్రభుత్వం రీ కాల్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

# రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను కలిసిన ఫెడరేషన్ నాయకులు



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత అమరావతి సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్) నాయకులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి, అభినందనలు తెలియజేశారు. పుష్పగుచ్ఛానికి బదులుగా వినూత్నంగా 'మాట'పై ప్రసిద్ధ కవి చిన్ని నారాయణరావు రాసిన దీర్ఘకావ్యాన్ని మంత్రికి అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కలిమిశ్రీ, ఫెడరేషన్ నాయకులు గోరంట్లప్ప, సురేష్బాబు కుర్రా, వై.డి.ఆనంద్, హరితాంధ్ర హరికృష్ణ, బీజేపీ నాయకులు శ్రీనివాస్ , రమేష్ వున్నారు.

# రాష్ట్రానికి 2019-24లో 20.6లక్షల గృహాలు




**వెలగపూడి:** గృహ నిర్మాణ పథకాల విషయంలో అస్తవ్యస్థ విధానాలతో గత ప్రభుత్వం పేదలకు తీరని నష్టం కలిగించిందని అంతేగాక 2019-2024 కాలంలో రాష్ట్రానికి 20 లక్షల 60 వేల గృహాలు మంజూరైతే కేవలం 6.8లక్షల ఇళ్ళను మాత్రమే పూర్తి చేయగలిగిందని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు కె.పార్ధసారిది అన్నారు. ఈమేరకు రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాం 2019-204 కాలంలో రాష్ట్రానికి 20లక్షల 60వేల గృహాలు మంజూరైతే కేవలం 6.8లక్షల ఇళ్ళను మాత్రమే పూర్తి చేయగలిగిందని 13.8 లక్షల ఇళ్ళను పూర్తి చేయలేదని వాటిలో సుమారు 5లక్షల ఇళ్ళ నిర్మాణం అసలు మొదలే కాలేదని అన్నారు. పేదల గృహ నిర్మాణం విషయంలో అస్తవ్యస్థ విధానాలతో పేదలకు తీరని నష్టం కలిగించిందని చెప్పారు. 2014-19 కాలంలో గృహం యూనిట్ విలువ 2లక్షల 50వేల రూ.లుగా ఉండగా దానిని గత ప్రభుత్వం లక్షా 80వేల రూ.లకు తగ్గించిందని గుర్తు చేశారు. ఎస్సి,ఎస్టిలకు యూనిట్ విలువ 2లక్షల రూ.లకు అదనంగా మరో లక్ష రూ.లు సహాయం కలిపి 3లక్షల రూ.లు వరకూ సాయం అందేదని కాని గత ప్రభుత్వం యూనిట్ విలువను తగ్గించడంతో లబ్దిదారులు చాలా వరకూ నష్ట పోవడమేగాక గృహ నిర్మాణ పథకాలు కుంటుపడ్డాయని మంత్రి పార్ధసారధి స్పష్టం చేశారు.

దేశంలో గత ఐదేళ్ళ కాలంలో గృహ నిర్మాణం విషయంలో 45 లక్షల గృహాలను నిర్మించి పశ్చిమ బెంగాల్ రాష్ట్రం మొదటి స్థానంలో నిలవగా 37 లక్షల ఇళ్ళు నిర్మించి మధ్యప్రదేశ్ ద్వితీయ స్థానంలోను,33లక్షలతో బీహార్ తృతీయ స్థానంలోను,31 లక్షల ఇళ్ళు నిర్మించి ఉత్తరప్రదేశ్ నాల్గవ స్థానంలోను నిలిచిందని గృహ నిర్మాణ,సమాచారశాఖ మంత్రి కె.పార్ధసారధి పేర్కొన్నారు.

2014-19లో చంద్రబాబు సియంగా ఉండగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో సుమారు 4.43 గృహాలను నిర్మిస్తే వాటికి చెల్లించాల్సిన 933 కోట్ల రూ.ల బిల్లులను గత ప్రభుత్వం చెల్లించ లేదని మంత్రి పార్ధసారధి పేర్కొన్నారు.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(అర్బన్)కింద కేంద్ర ప్రభుత్వం తన వాటాగా ఇప్పటి వరకూ 18వేల 173 కోట్ల రూ.లను ఇస్తే వాటిలో 2వేల 913 కోట్ల రూ.లను గత రాష్ట్ర ప్రభుత్వం వాడేసుకుందని అంతేగాక రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సిన 1306 కోట్లను ఇవ్వలేదని మొత్తం కలిపి 4వేల 219 కోట్ల రూ.లను గృహ నిర్మాణ సంస్థకు జమ చేయక పోవడంతో 7శాతం పెనాల్టీ కింద 28 కోట్ల రూ.లు కేంద్రానికి చెల్లించాల్సి వచ్చిందని చెప్పారు.అదే విధంగా పియం ఆవాస్ యోజన(గ్రామీణ్)కింద కేంద్ర ప్రభుత్వం తన వాటాగా ఇప్పటి వరకూ 1018 కోట్ల రూ.లు ఇవ్వగా వాటిలో రూ.270 కోట్లను గత ప్రభుత్వం వాడేసుకోవంతో పాటు రాష్ట్ర వాటాగా చెల్లించాల్సిన రూ.269 కోట్లను ఇవ్వలేదని వెరసి 539 కోట్ల రూ.లను గృహ నిర్మాణ సంస్థకు జమ చేయాల్సి ఉందన్నారు.గత ఐదేళ్ళ కాలంలో గృహ నిర్మాణ పథకాలకు కేంద్రం నుండే అధిక నిధులు వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వం నిధులు చాలా నామ మాత్రమేనని మంత్రి పేర్కొన్నారు.

గత ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణాలకు అనువుగాని స్థలాలను అనగా స్మశాన వాటికలు, చెరువులు,కొండవాలు వంటి ప్రదేశాలను సేకరించి కోట్లాది రూ.లను దుర్వినియోగం చేయడం జరిగిందని 2013 భూసేకరణ చట్టం ప్రకారం సేకరణ చేశారా లేదా అనేది విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని మంత్రి పార్ధసారధి స్పష్టం చేశారు.గత ప్రభుత్వం 11వేల 782 లే అవుట్లలో గృహ నిర్మాణాలు చేపట్టగా వాటికి ప్రాధమికంగా కావాల్సిన కనీస సౌకర్యాలైన లెవెలింగ్, గ్రావెల్ రోడ్లు,నీటి సరఫరాకు కేవలం 7500 లే అవుట్లలో 897 కోట్లతో పనులు చేపట్టగా రూ.246 కోట్ల బిల్లులు మాత్రమే చెల్లించారని మిగతా పనులు పూర్తి కాలేదని అన్నారు.ఇలాంటి లోపభూయిష్ట ప్రణాళిక వల్ల 11వేల 782 లేఅవుట్లలో చేపట్టిన 12లక్షల ఇళ్ళకు గాను కేవలం 2.07 లక్షల ఇళ్ళను మాత్రమే పూర్తి చేయగలిగారని మంత్రి పార్ధసారధి చెప్పారు.అంతేగాక ఇళ్ళు పూర్తయిన ఒక్క లేఅవుట్లోను సిమ్మెంట్ కాంక్రీట్ రోడ్లు, మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు చేయలేదని దానివల్ల కష్టపడి ఇళ్ళు నిర్మించుకున్న లబ్దిదారులకు ఆయా ఇళ్ళలో నివసించే భాగ్యం కలగలేదని పేర్కొన్నారు.గృహ నిర్మాణ కాలనీలు, లేఅవుట్లలో కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఉపాధి హామీ,అమృత్ పథకాల నిధుల అనుసంధానంతో పనులు పూర్తి చేస్తామని మంత్రి పార్ధసారధి తెలిపారు. పట్టణ ప్రాంత లబ్దిదారులకు 2014-19 కాలంలో నిర్మించిన 90శాతం పైగా పనులు పూర్తయిన టిడ్కో గృహాలను గత ప్రభుత్వం లబ్దిదారులకు ఇవ్వకుండా తీవ్ర నిర్లక్ష్యం చేసిందని మంత్రి పార్ధసారధి ఎద్దేవా చేశారు. అయితే ఆగృహాలను షీర్ వాల్ టెక్నాలజీతో నిర్మించడంతో అవి ఐదేళ్ళయిన చెక్కు చెదరకుండా ఉన్నాయని మిగతా పనులు పూర్తి చేసి వాటిని త్వరిత గతిన లబ్దిదారులకు అందించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

**జర్నలిస్టుల ఇళ్ళ పంపిణీ ప్రక్రియను వేగవంతం చేస్తాం : మంత్రి పార్ధసారధి**

రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు అందించే ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో ఇళ్ళ స్థలాలు అందించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని రాష్ట్ర గృహ నిర్మాణ,సమచార శాఖ మంత్రి కె.పార్ధసారధి హామీ ఇచ్చారు.

# అత్యంత వైభవంగా ఇసుకు కొండపై వేంచేసి యున్న శ్రీ సత్యనారాయణ స్వామి వార్షిక కళ్యాణోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం సిటీ కేజిఎచ్ లోపల ఇసుకకొండ గా పిలువబడే బాబాజీ కొండపై వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవం వేడుకలు అంగరంగ వైభవం గా జరుగుతున్నాయి. అందులో భాగముగా ఈరోజు దేవస్థానం ప్రధాన అర్చకులు ఫణిహారం నరసింహమూర్తి ఆధ్వర్యంలో అర్చక స్వాములు జరిపిన మంత్ర విధులతో చేసిన కల్యాణ వేడుక అనంతరం రథ యాత్ర ఘనంగా నిర్వహించారు. దేవస్థానం సన్నాయి విద్వాంసులు కూర్మాపు గోవింద్ ఆధ్వర్యంలో పలువురు సన్నాయి కళాకారులు సహకారం తో మేళం తాళాలతో, తగరపువలస కు చెందిన శ్రీమతి హరీలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా భక్తులు వైష్ణవ కల్యాణ కీర్తనలు తో, కోలాటాలతో అబాల గోపాలం ఉత్సాహం గా పాల్గొన్నారు.. విపత్తులు కారణం గా కొన్ని సంవత్సరాలనుండి ఆగిపోయిన రథ యాత్ర, బుధవారం సాయంత్రం గౌరవ శాసన సభ్యులు చెన్నుబోయిన వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రోత్సాహంతో తిరిగి పునః ప్రారభించామని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లొ శ్రీ స్వామి వారి భక్తురాలు సమర్పించిన పసుపు పాదాలు విశేషం గా పలువురిని ఆకట్టుకొన్నాయి. 20 వ తేదీ గురువారం ఉదయం సుదర్శన హెూమం, అదేరోజు రాత్రి 7 కి పండిత సదస్యం నిర్వహించారు. 21 వ తేదీ శుక్రవారం దోపోత్సవం, 22 వ తేదీ శనివారం జ్యేష్ఠ పౌర్ణమి, సామూహిక వ్రతములు అదేరోజు మధ్యాహ్నం అన్న సంతర్పణ, 23 వ తేదీ అధివారం శ్రీ పుష్పయాగం అనంతరం పవలింపు సేవతో కల్యాణ వేడుకలు ముగుస్తాయి అని తెలుపుతూ ఈ సందర్భంగా భక్తులు తరలి వచ్చి ఈ వేడుకలు లొ పాల్గొని తరించాలని ఈవో మహాలక్ష్మి నగేష్ తెలిపారు. ఈ రాధయాత్ర కు పోలీస్ డిపార్ట్మెంట్ వారు, దేవాదాయ శాఖ ఉన్నతాది కారులు తో పాటు పూర్ణ మార్కెట్ వద్ద శ్రీ దుర్గాలమ్మ దేవస్థానం, పెద్ద వాల్తేరు శ్రీ పోలమాంబ అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ శ్రీ పైలా శేఖరబాబు, శ్రీమతి గాయత్రి సహకారం అందించారని వారికీ ధన్యవాదములు తెలుపు తున్నామని అన్నారు.

# రాయలసీమ కింగ్స్ "తిప్పర మీసం" సాంగ్ విడుదల




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 30వ తేదీ నుంచి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ కొత్త సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో బి.దశరథ్ రాం రెడ్డి యాజమాన్యంలోని డిఫెండింగ్ ఛాంపియన్ టీం 'రాయలసీమ కింగ్స్'కు చెందిన సాంగ్ "తిప్పర మీసం"ని విడుదల చేశారు. ప్రముఖ ఆల్‌రౌండర్ గిరినాథ్ రెడ్డి నాయకత్వంతో పాటు అనుభవజ్ఞుడైన వివివి అప్పారావు కోచ్‌గా ఉన్న ఈ జట్టు ఈ సీజన్‌లో పటిష్టంగా ఉంది. అంతేకాకుండా తెలుగు రాష్ట్రాల నుండి క్రీడా నైపుణ్యమున్న అండర్ 23 స్టార్లతో జట్టులో సగానికి పైగా యువ క్రికెటర్ల ప్రతిభతో నిండి ఉంది. ఈ జట్టు గత ఏడాది ఫైనల్లో కోస్టల్ రైడర్స్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

ఈ సీజన్ స్టార్ స్పోర్ట్స్ 1 తెలుగు, స్టార్ స్పోర్ట్స్ ఫస్ట్ మరియు ఫ్యాన్‌కోడ్‌లో ప్రసారం చేయబడుతుంది. వైజాగ్‌లోని Y. S రాజశేఖర రెడ్డి ACA-VDCA స్టేడియంలో జరగబోయే నూతన సీజన్ కోసం టీం సన్నద్ధమవుతున్నందున... పవన్ కుమార్ స్వరపరిచగా, సురేష్ బనిసెట్టి రాసిన ఈ ప్రత్యేక గీతంను జట్టు యొక్క అనితరమైన అభిమానులకు అంకితం చేశారు.యువ ప్రతిభను ప్రోత్సహించే రాయలసీమ రాజుల ఆనవాయితి , దృక్పథాన్ని ఈ గీతం ప్రతిబింబిస్తుంది. అభిమానులు పాట పాడుతూ., నృత్యం చేస్తూ.. మీసాలు మెలితిప్పడం ద్వారా ఈ ప్రాంత అభిమాన పక్షాన్ని ప్రదర్శిస్తూ మద్దతునందిస్తూ వారి స్ఫూర్తిని ప్రతిబింబించేలా సంగీతం-సాహిత్యాన్ని సమకూర్చారు.

ఈ సందర్భంగా RK స్పోర్ట్స్ లిమిటెడ్ CEO శ్రీ బి నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ., "మా కొత్త గీతం 'తిప్పర మీసం'ని ఆవిష్కరించడం మాకెంతో గర్వకారణం. క్రికెట్ ఆటను, క్రీడా అభిరుచిని వేడుకలా జరుపుకునే రాయలసీమ ప్రాంతానికి హృదయ పూర్వక అభినందనలు. రాయలసీమ కింగ్స్ బృందంలో క్రికెట్‌ను ఏకం చేసే స్ఫూర్తిని నింపడానికి వినూత్నంగా ఈ సంగీతంతో కృషి చేస్తున్నాము. ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ఏకం చేయగల అసాధారణ సామర్థ్యం 'సంగీతం, క్రీడలకే ఉంటుంది. ఈ రెండింటినీ సమన్వయపరుస్తూ., క్రీడా బృందంలో స్పూర్తి నింపడం మంచి అనుభూతి. తిప్పర మీసం సాంగ్ ఈ దృక్పథానికి, మా నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుంది. ఈ వేడుకను మా అభిమానులతోపంచుకోవడానికి సంతోషిస్తున్నాము"అని తెలిపారు.



## విశాఖపట్నం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మద్దిలపాలెం ఎంవిపి ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది విశాఖ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ పై సుప్ర వెహికల్ పై పెద్ద భారీ ఎల్ఈడి స్క్రీన్ ని ఏర్పాటు చేసి పలు రకాల వాహనదారుల ప్రాణ రక్షణ కోసం పలు రకాల ట్రాఫిక్ సేఫ్టీ అవేర్నెస్ వీడియోలను ప్రజలందరూ వీక్షించేటట్టు విశాఖపట్నంలో పలు ముఖ్య కూడలిలో మద్దిలపాలెం కళాభారతి మెయిన్ రోడ్ లో ఈ యొక్క ట్రాఫిక్, దిశ, లా అండ్ ఆర్డర్ మరియు క్రైమ్ విభాగాలపై సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది ఈ యొక్క ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రామ్ను పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు వీక్షించారు ఈ కార్యక్రమాన్ని ఎంవిపి ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఎస్సై బి కనకారావు, హెడ్ కానిస్టేబుల్ పి సన్యాసిరాజు మరియు ఇతర పోలీస్ సిబ్బంది నిర్వహించారు.

## సత్తి రామకృష్ణ రెడ్డి అధ్యకతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరా ఎంఎసి సొసైటీ బోర్డు అఫ్ డైరెక్టర్స్ సమావేశం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరా ఎంఎసి సొసైటీ బోర్డు అఫ్ డైరెక్టర్స్ సమావేశం లలిత నగర్ వద్ద గల వారి కర్యాలయం లో చైర్మన్ శ్రీ సత్తి రామకృష్ణ రెడ్డి అధ్యకతన మంగళవారం జరిగింది.

గొల్ల బాబూరావు ఎంపీ రాజ్య సభకు ఎంపిక ఐన తరువాత, సొసైటీ డైరెక్టర్‌గా సమావేశానికి విచ్చేసిన సందర్భంగా వారిని చైర్మన్ మరియు ఇతర డైరెక్టర్స్ అందరూ సత్కరించారు. విశాఖ నుంచి రాజ్య సభకు వారు ప్రాతినిథ్యం వహించడం, విశాఖ జిల్లా వాసులకేకాదు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సొసైటీ సభ్యులు అందరికీ గర్వ కారణం అని కొనియాడారు.

ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్లలో ఒకరైన డా. నండూరి రామక్రిష్ణ గొల్ల బాబూ రావుని అభినందిస్తూ తన రచనలు అందచేశారు.

ఈ సమావేశం లో శ్రీ సత్తి బులిస్వామి రెడ్డి, సొసైటీ మానేజింగ్ డైరెక్టర్ జి. వేణుగోపాల రెడ్డి, వీరారాఘవ రెడ్డి ఇతర డైరెక్టర్స్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అటల్ టింకరింగ్ ల్యాబ్ రివ్యూ మీటింగ్



**విజయనగరం:** జిల్లాలో గల అటల్ టింకరింగ్ ల్యాబ్లు విజయవంతంగా నిర్వహించాలి అని జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీ ఎన్.ప్రేమ కుమార్ తెలియజేశారు. జిల్లాలో గల 42 అటల్ టింకరింగ్ లేబ్ ల ప్రధాన ఉపాధ్యాయులు మరియు ల్యాబ్ నోడల్ టీచర్స్ లను ఉద్దేశించి మాట్లాడుతూ, లాబ్స్ పనితనాన్ని నిర్ధారించడానికి 13 ఇండికేటర్స్ ఇవ్వడం జరిగింది. సూచికల ఆధారంగా ల్యాబ్ పనితనానికి రేటింగ్ ఇస్తూ పాయింట్లు ఇవ్వడం జరుగుతుంది. 13 సూచికలు విజయవంతముగా అమలు చేసిన పాఠశాల ల్యాబ్ కు ఐదు పాయింట్లు ఇవ్వడం జరుగుతుంది. రానున్న రోజులలో ప్రతినెల జిల్లా కలెక్టర్ వారి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించబడును మరియు ల్యాబ్ ప్రధాన ఉపాధ్యాయులు , ల్యాబ్ నోడల్ టీచర్ ఈ పదమూడు ఇండికేటర్స్ దృష్టిలో ఉంచుకొని విజయవంతంగా ల్యాబ్ నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా వి.రమేష్ వ్యవహరించారు. జిల్లా సైన్స్ అధికారి ఎం కృష్ణారావు పాల్గొన్నారు.

## మాస్టర్ ఎథ్లెటిక్స్ విజేతలకు సమ్మానం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏప్రిల్, జూన్ నెలల్లో ముంబై, అయోధ్య, అయోధ్యలో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించిన విశాఖపట్నంకు చెందిన సుమారు పది మంది క్రీడాకారులకు విశాఖపట్నంలోని మురళీనగర్ పార్క్ ఆడిటోరియంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి కమల్ బైద్ మాట్లాడుతూ ఈ క్రీడాకారుల భవిష్యత్ కార్యాచరణకు నిధులు సమకూర్చడం చాలా అవసరమని చెబుతూ క్రీడాకారులను మరిన్ని విజయాలు చేకూర్చుకునేలా ప్రోత్సహిస్తూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అథ్లెటిక్స్ అసోసియేషన్ అధికారులు మరియు పలువురు ప్రముఖులు కమల్ బైద్‌ను ఈ సందర్భంగా సన్మానించారు.

# ఎమ్మెల్యేలు 'గంటా, వెలగపూడి'లకు శుభాకాంక్షలు తెలిపిన రత్నాకర్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికల్లో భీమిలి నియోజక వర్గం నుంచి పోటీ చేసి విజయ ఢంకా మోగించిన తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావును తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ ఆయన కార్యాలయంలో గురువారం కలుసు కున్నారు. ఈ సందర్భంగా గంటాను శాలువతో ఘనంగా సత్కరించి మెమెంటో బహూకరించి గంటా శ్రీనివాస రావుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విశాఖ తూర్పు నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన శాసనసభ్యులు వెలగపూడి రామ కృష్ణబాబును వారి కార్యాలయంలో కలుసుకుని శాలువతో ఘనంగా సత్కరించి మెమెంటో బహూకరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పరశురామ బ్రాహ్మణ సేవా సంఘం అనకాపల్లి మండలం నూతన కార్యవర్గం ఎన్నికలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక కాశీ విశ్వేశ్వర దేవస్థానం వద్ద శ్రీ పరుశురామ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నిక విశాఖ జిల్లా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పేరూరి భోగలింగేశ్వర శర్మ కార్యదర్శి పొందూరు సూర్యనారాయణ పరశు రామ బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ సలహా సంఘం నాయకులు పూజ్యం నాగబాబు వీర్ ఆధ్వర్యంలో కొత్త కార్యవర్గం ఎన్నుకోబడింది. అనకాపల్లి గౌరవ మండల అధ్యక్షులు చుండూరు సూర్యనారాయణ గౌరవ మండల సలహా సంఘం అధ్యక్షులు రాంపల్లి అన్నపూర్ణ శర్మ (అను) అనకాపల్లి మండలాధ్యక్షులుగా పేరూరు చిన్ని స్వామి ఉపాధ్యక్షులుగా చావలి వెంకట రమేష్ ప్రధాన కార్యదర్శిగా తమ్మి రాజు శ్యామ్ కుమార్ సహాయ కార్యదర్శిగా వాహినీ పతి సంతోష్ కుమార్ కోశాధికారి తనికెళ్ళ రామకృష్ణ కార్యనిర్వహక కార్యదర్శిగా రాచకొండ రవికుమార్ అధికార ప్రతినిధి గంటి రవికుమార్ కార్యవర్గ సభ్యులు కట్టు భైరవ కృష్ణమూర్తి,రాళ్లపల్లి శ్రీనివాసరావు వాహినీ పతి సందీప్, ఉప్పులూరి రఘు, పేరూరు వేణుగోపాల్ ఉప్పల నాగేశ్వరావు రేమల్ల సూర్యనారాయణ రేమల్ల చైతన్య శర్మ, బాదంపూడి సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు.ఈ నూతన కార్యవర్గం పట్టణ బ్రాహ్మణ ప్రముఖుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నూతన పదవి బాధ్యతలు చేపట్టిన కార్యవర్గం సభ్యులు బ్రాహ్మణ సమాజానికి మన బ్రాహ్మణ బంధు మిత్రులకు సహాయ సహకారాలు సాకారాల అందిస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ సంఘాన్ని బలోపేతం చేస్తూ ముందుకు పోవాలని బ్రాహ్మణ సమాజంలో అందరి చేత మనలను గుర్తింపును పొందుతూ సంఘ అభివృద్ధికి ఎంతో పాటు పడాలని అందరికీ అండగా నిలబడాలని కోరారు. అలాగే కాశీ విశ్వేశ్వర దేవస్థానం వద్ద గల వినాయక టెంపుల్ లో గల అర్చకుడు కృష్ణమూర్తి పంతులు అకాల మరణం చెందడంతో సంఘ సభ్యులు అందరూ కలిసి ఆ కుటుంబానికి సుమారు ఒక 35 వేల రూపాయలు వరకు వారికి సహాయం చేయడం జరిగింది అలాగే వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి సంఘం అన్ని విధాల అన్ని ప్రయత్నాలు చేస్తున్నది ఆ చనిపోయిన అర్చకుడికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. అందులో ఒక పిల్లవాడు వేద అధ్యాయం చేయించుటకు తల్లి ప్రయత్నం చేస్తున్నారు మరో పిల్లవాడు ప్రభుత్వ పాఠశాల చదువుతున్నారు . వీరి కుటుంబం ఆదుకోవడానికి పరుశురామ బ్రాహ్మణ సంఘం ముందుంటున్నారు. అలాగే బ్రాహ్మణులు ఎవరు కష్టాల్లో ఉన్న ఈ పరుశురామా బ్రాహ్మణ సేవా సంఘం ముందు వరుసలో ఉంటుందన్నారు. అలాగే ప్రతి సంవత్సరం కార్తీకమాసం దాటాక వన సమారాధన కూడా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# మానసిక ఉల్లాసం కలిగించేది పచ్చని వనాలే




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మానసిక ఉల్లాసం కలిగించేది పచ్చని వనాలే అని జివిఎంసి అడిషనల్ కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్ అన్నారు. పెదగంట్యాడ భవిత విద్యా కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం రంగు రంగుల పువ్వులు పూసే, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎకొ వైజాగ్ లో భాగంగా నాటుతున్న ఈ మొక్కలు విద్యార్థుల లో చైతన్యం నింపుతాయి, ఉత్సాహం కలిగిస్తాయి, కొత్త ఆలోచనలు రేకెత్తించి ఆనందంగా జీవించడానికి ఉపకరిస్తాయన్నారు. జిల్లా లోని 11 భవిత విద్యా కేంద్రాలకు కొత్త వెలుగు నింపేందుకు పువ్వులు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు గ్రీన్ క్లైమేట్ టీంఎన్‌జిఒ అందజేస్తాం దన్నారు. ఇంద్రియ వనాలతో మానసిక వికాసం కలుగుతుందని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి తక్షణ కర్తవ్యంగా భావించాలి న్నారు. ఎకొ వైజాగ్ లో భాగంగా విస్తృతంగా మొక్కలు నాటుదామని, అలాగే ప్రతి ఒక్కరూ తమ ఇంటి పైకప్పు మీద కూర గాయలు, ఆకుకూరలు ప్రకృతి ఆధారంగా పండించాలని కోరారు.

జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ చంద్రకళ మాట్లాడుతూ మూడేళ్లు పెరిగిన ఒక చెట్టు ఏడాదికి ఒక టన్ను ప్రాణవాయువు ఇస్తుందన్నారు. దీనిని దృష్టి లోనికి తీసుకొని ప్రతి ఒక్కరూ కనీసం 10 మొక్కలు నాటి పెంచితే విశాఖపట్నం ఒక నందనవనంగా తీర్చి దిద్దబడుతుందని వివరించారు. అలా పెంచితే మన శీతోష్ణస్థితి చల్లబడు తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అధిక సంఖ్యలో మొక్కలు నాటడానికి, పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని కోరారు.

సమగ్ర శిక్షా అభియాన్ ఎంపిసి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చేతా మొక్కలు నాటి పెంచే విధంగా చైతన్య వంతులు చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించేందుకు అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో హిమాలయ పర్వతాలు అధిరోహించిన అన్మిష్ వర్మ, వనమాలి ఎన్ జి ఒ వ్యవస్థాపకులు మళ్ళ సరిత, జి విఎంసి జోనల్ కమిషనర్ సన్యాసి నాయుడు, సహిత విద్యా సమన్వయకర్త బి.గీత, ఏ.పి.ఓ. బి అప్పలనాయుడు, ఏ.యల్.యస్.కో. జి. శ్రీనివాస రావు, తహశీల్దార్ భాస్కరరావు, పోలీసు సిఐ దాలిబాబు, ఎస్ఐ కె. శ్యామ్ సుందర్ రావు, ఎంఇఓలు ఇ. శ్రీనివాసరావు, కె. రమణాజి, ఎస్ ఆర్ యు జివిఎంసి ప్రతినిధి దివ్య, ఏక్షన్ ఎయిడ్ ఫెలోషిప్ ప్రతినిధి కృష్ణకుమారి, ఎన్ జి సి జిల్లా కోఆర్డినేటర్ బాబూరావు, నేషనల్ కాంగ్రెస్ జిల్లా ఆఫీసర్ కప్పరాడ ప్రసాద్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఇట వల పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఉన్నత పాఠశాలల్లోని ఎకొ క్లబ్ విద్యార్థులకు నిర్వహించిన పోటీ ల్లో పాల్గొన్న విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

# గాయత్రీ విద్యాపరిషత్ కళాశాల సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల వాడకం : విద్యార్థుల భవిష్యత్తు పై చైతన్య సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక యం.వి.పి. కాలనీలో ఉన్న గాయత్రీ విద్యాపరిషత్ డిగ్రీ మరియు పి.జి. కళాశాల (అటానమస్) సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల వాడకంతో యువత బంగారు. భవిష్యత్తును నాశనం తీసుకోరాదని చైతన్య సదస్సునిర్వహింపబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీయుతుల రాంబాబు , అసిస్టెంట్ కమిషనరు ఆఫ్ పోలీస్, మరియు శ్రీసంజీవరావ, సర్కిల్ ఇన్స్పెక్టర్, పోలీసు విభాగం నుండి విచ్చేశారు. డైరక్టరుగా పదవీ భాధ్యతలు చేపట్టిన శ్రీయుతులు డి.గిరిధర్ తమ ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ నేటి యువతరం మత్తు పదార్థములు, మాదక ద్రవ్యాల వాడకానికి బలి అయిపోయి మంచి భవిష్యత్తును మంటకలుపుకొని తల్లి తండ్రుల కలలను వమ్ము చేయ వద్దని హితవు పలికారు.

అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు రాంబాబు మాట్లాడుతూ మొబైల్ ఫోన్ వాడకంద్వారా పనికిమాలిన సైట్లలోకి ప్రవేశించి జిత్తులమారి మోసగాళ్ల పన్నిన వలనపడి యువతరం వేదనకు గురి కాకూడదని, నకిలీ సందేశాలద్వారా సైబర్ నేరస్థులు విసిరిన వలలో పడి బాధపడకుండ తగిన జాగ్రత్త వహించాలని, మోసపోయినట్లు తెలియ గానే 1930 కిఫోన్ చేస్తే పోలీసు యంత్రాంగం తగిన సహాయసహకారాలు అందిస్తుందని వివరించారు. అలాగే శ్రీ సంజీవరావు సర్కిల్ ఇన్స్పెక్టరు మాట్లాడుతూ కొన్ని వీడియోల ద్వారా సమాజం లో జరుగు తున్న మోసాలను తెలియ చేసారు వందన సమర్పణ డాక్టర్ యు.వి.యస్.యన్. దీప్తి చేశారు. ఈ కార్యక్రమంతో పత్రికా ప్రజాసంబంధాల అధికారి డి.శేషపద్మ తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## దాడి రత్నాకర్‌ని కలిసిన తెదేపానాయకులు, కార్యకర్తలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించి తెదేపా కూటమి ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ ని అనకాపల్లి పట్టణానికి చెందిన పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం స్థానిక లక్ష్మీనారాయణ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో స్వయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రత్నాకర్ ని శాలువతో ఘనంగా సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 83వ వార్డు సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త ఆల్తి శ్రీనివాసరావు, జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ మెంబరు రేబాక మధుబాబు, కుంచావారి వీధి గౌరీ పరమేశ్వరుల మహోత్సవ కమిటీ సభ్యులు బొండా జగదీష్ జనసేన వార్డు కార్యవర్గ సభ్యులు, రామ్‌చరణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వెల్లంకి వాసు, విజయరామరాజుపేట జనసేన నాయకులు దారిమిశెట్టి మూర్తి, బొద్దపు రామలింగేశ్వరరావు, యువ నాయకులు రేబాక ఇంద్రకుమార్ తదితరులు రత్నాకర్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైభవంగా దుర్గా మల్లేశ్వర స్వామి కళ్యాణం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానికగవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయములో సప్తమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ గౌరీపరమేశ్వరుల కమిటీ సభ్యులు, శ్రీ మరిడిమాంబ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జై తెలుగుదేశం ఈరోజు విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు పరిధిలో ఎంతో పేరు ప్రఖ్యాతలుగాంచిన ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం ఆధునిక నవీకరణకు సుమారు 6 కోట్ల నిధులతో కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు చొరవతో సుమారు ఆరు కోట్ల వార్డు అభివృద్ధి నిధులతో స్టేడియం పునర్ అభివృద్ధి ఆధునిక నవీకరణ చేయడం జరిగింది కార్యక్రమానికి ఈ కార్యక్రమం లో 35 వ వార్డ్ టీడీపీ నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులైన పల్లా శ్రీనివాసుని ఘనంగా సన్మానించిన అక్కరమాని వెంకట్రావు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** ఈరోజు గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాస్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కరమాని వెంకట్రావు ఆయనతోపాటు తోట గరువు గ్రామ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఓమ్మి చిన్నారావు, మాజీ ఈత కార్పొరేషన్ డైరెక్టర్ అప్పారావు, మన్యాల రమణ, అచ్చి ప్రసాద్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

# సినిమా



## పవన్ కళ్యాణ్.. షూటింగ్స్ కోసం రెండే రోజులు..?



పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. అలాగే కీలకమైన మంత్రిత్వ శాఖలకి సంబంధించిన పూర్తిగా బాధ్యతలు తీసుకోవడంతో పాటు అధికారులతో సమీక్షలు కూడా మొదలు పెట్టారు. కీలకమైన బిల్లులపైన కూడా పవన్ కళ్యాణ్ సంతకాలు చేశారు. దీని ద్వారా పవన్ కళ్యాణ్ ఇప్పుడు మెజారిటీ సమయం పరిపాలన కార్యకలాపాల కోసం వెచ్చించబోతున్నాడని అర్ధమవుతోంది. పవన్ కళ్యాణ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం అభిమానులకి ఒకింత ఆనందాన్ని ఇచ్చే అంశమే. అయితే ఆయన ఆయన కమిట్ అయిన ప్రాజెక్ట్స్ కి సంబందించిన షూటింగ్స్ ఇంకా పెండింగ్ లో ఉన్నాయి. ఫ్యాన్స్ ఈ సినిమాలని కూడా చూడాలని కోరుకుంటున్నారు. అలాగే వందల కోట్ల పెట్టుబడులు పెట్టిన నిర్మాతలు కూడా పవన్ కళ్యాణ్ డేట్స్ కోసం వెయిట్ చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ మంత్రిగా ఉండటంతో నిర్మాతలు అయితే ధైర్యంగా సినిమాలు పూర్తి చేయమని అడగలేని పరిస్థితి. కానీ ఇప్పటికే సగానికి పైగా కంప్లీట్ అయ్యి ఉన్న ఆ సినిమాలు పూర్తి చేయాల్సిన బాధ్యత పవన్ కళ్యాణ్ పై ఉంది. వీటి తర్వాత సినిమాలు చెయ్యడం, చెయ్యకపోవడం పవన్ కళ్యాణ్ ఇష్టం. కానీ వీటిని మాత్రం కంప్లీట్ చేస్తే అటు నిర్మాతలు సేఫ్ అవుతారు. అలాగే అభిమానులు కూడా హ్యాపీగా ఫీల్ అవుతారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పవన్ కళ్యాణ్ ఈ సినిమాల కోసం డేట్స్ అడ్జస్ట్ చేయడానికి రెడీ అయ్యారంట. వారంలో రెండు రోజులు షూటింగ్ కోసం కేటాయిస్తానని నిర్మాతలకి మాట ఇచ్చారంట. ప్రస్తుతం హరిహర వీరమల్లు, ఓజీ సినిమాలు ఆల్ మోస్ట్ చివరి దశలో ఉన్నాయి. అయితే వీటిలో ఈ సినిమా షూటింగ్ ముందుగా స్టార్ట్ చేస్తాడనేది ప్రస్తుతానికి క్లారిటీ లేదు. పవన్ కళ్యాణ్ మీద నమ్మకంతో ఏఎం రత్నం అయితే హరిహర వీరమల్లు షూటింగ్ షెడ్యూల్ కి ప్లాన్ చేసుకుంటున్నారంట. డిసెంబర్ లో మూవీ రిలీజ్ చేస్తానని కూడా నిర్మాత ఎనౌన్స్ చేశారు. పవన్ కళ్యాణ్ చెప్పడంతోనే ఆయన ఈ ప్లానింగ్ అంతా చేసుకొని ఉంటాడనే మాట వినిపిస్తోంది. ఇది కంప్లీట్ అయ్యాక ఓజీ పూర్తి చేసే ఛాన్స్ లు ఉన్నాయి. ఇక ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ 2025లోనే ఉండొచ్చని ఇండస్ట్రీ వర్గాలలో టాక్ నడుస్తోంది. మరి ఇది ఎంత వరకు సాధ్యం అవుతుందనేది ఆయా నిర్మాతల నుంచి క్లారిటీ వచ్చే వరకు తెలియదు.

## అందాల సికిందర్ కవ్వింపులు



బుల్లి తెరపై సుదీర్ఘ కాలం పాటు సందడి చేసి అక్కడి ప్రేక్షకులను అలరించిన ముద్దుగుమ్మ షామా సికిందర్. బుల్లి తెర నుంచి ఎంతో మంది ముద్దుగుమ్మల మాదిరిగానే వెండి తెరపై కూడా అడుగుపెట్టిన ఈ అమ్మడు అలరించింది. అందాల ఆరబోత పాత్రలకు మరియు పాటలకు కేరాఫ్ అడ్రస్ అన్నట్లుగా నిలిచింది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ పలు సార్లు తనకు తాను నిరూపించింది. తాజాగా మరోసారి ఈ అమ్మడి యొక్క అందం సోషల్ మీడియాలో నెటిజన్స్ కు కన్నుల విందు చేస్తుంది. ఆకట్టుకునే ఈ అమ్మడి లుక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నాలుగు పదుల వయసు దాటినా కూడా పడుచు అమ్మాయి మాదిరిగాముని పెదవిని కొరుకుతూ ఓరగా చూస్తున్న ఈ అమ్మడికి ఎన్ని లైక్స్ కొట్టినా తక్కువే అన్నట్లుగా నెటిజన్స్ తెగ లైక్ చేస్తూ షేర్ చేస్తున్నారు. ఈ స్థాయి అందాల ఆరబోత చేస్తే అయిదు పదుల వయసులోనూ ఈమెకి ఫ్యాన్ ఫాలోయింగ్ ఫుల్ గా ఉండే అవకాశం ఉంది. ఈ మధ్య కాలంలో షామా సికిందర్ చేస్తున్న అందాల ఆరబోత ఫోటో షూట్స్ కారణంగా వార్తల్లో నిలుస్తోంది. ఫిల్మ్ మేకర్స్ దృష్టిని ఆకర్షిస్తూ కొత్త సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటుంది. భవిష్యత్తులో ఈ అమ్మడు సౌత్ లో కూడా వరుస సినిమాలు చేసే అవకాశాలు లేక పోలేదు అన్నట్లుగా టాక్ వినిపిస్తోంది. బుల్లి తెర నుంచి వెండి తెర అక్కడ నుంచి సోషల్ మీడియా అంటూ తెగ అందాల విందు చేస్తున్న షామా సికిందర్ ఎంతో మంది ముద్దుగుమ్మలకు ఆదర్శంగా నిలుస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## వాళ్లిద్దరిలో నాని హ్యాట్రిక్ ఛాన్స్ ఎవరికో..?



టైర్ 2 హీరోల్లో పర్ఫెక్ట్ స్టోరీస్ తో కెరీర్ ని ఇంకాస్త స్ట్రాంగ్ చేసుకుంటూ వెళ్తున్నాడు న్యాచురల్ స్టార్ నాని. నాని సినిమా అంటే మినిమం గ్యారెంటీ ఉంటుంది అనే టాక్ ఎప్పుడో వచ్చినా దాన్ని ఇప్పటికీ నిలబెట్టుకోవడం విశేషంగా చెప్పుకోవచ్చు. అందుకే నాని ఏదైనా సినిమా చేస్తున్నాడు అంటే దాని పైన ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. లాస్ట్ ఇయర్ దసరా, హాయ్ నాన్న రెండు హిట్ సినిమాలను చేసిన నాని ప్రస్తుతం సరిపోదా శనివారం సినిమాతో వస్తున్నాడు. ఈ సినిమాను వివేక్ ఆత్రేయ డైరెక్ట్ చేస్తుండగా సినిమాలో కోలీవుడ్ భామ ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా ఛాన్స్ అందుకుంది. ఈ మూవీ తర్వాత నాని సుజిత్ డైరెక్షన్ లో సినిమా చేస్తాడని తెలుస్తుంది. నాని సుజిత్ ఎవరు ఊహించని ఈ కాంబో సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని చెప్పొచ్చు. యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతున్న ఈ సినిమాలో హీరోయిన్ పాత్రకు మంచి యాక్టింగ్ స్కోప్ ఉంటుందని తెలుస్తుంది. కథ మొత్తం కథానాయిక చుట్టే తిరుగుతుందని అంటున్నారు. అందుకే ఈ సినిమాలో హీరోయిన్ గా స్టార్ హీరోయిన్ నే తీసుకోవాలని చూస్తున్నారు. నానితో నటించిన హీరోయిన్స్ ఇద్దరిలో ఒకరిని ఈ ప్రాజెక్ట్ కి ఫైనల్ చేస్తారని తెలుస్తుంది. ఇంతకీ ఎవరా ఇద్దరు అంటే ఒకరు సహజ నటి సాయి పల్లవి కాగా మరొకరు మహానటి కీర్తి సురేష్ అని తెలుస్తుంది. ఈ ఇద్దరు కూడా నానితో రెండు సినిమాలు చేశారు. సాయి పల్లవి నానితో ఎం.సి.ఏ, శ్యాం సింగ రాయ్ చేయగా.. కీర్తి సురేష్ నేను లోకల్, దసరా సినిమాల్లో నటించింది. నానితో సినిమా అంటే ఈ ఇద్దరు హీరోయిన్స్ కూడా ఆసక్తిగా ఉంటారు. ఐతే నాని చాయిస్ ఎవరన్నది మాత్రం తెలియాల్సి ఉంది. సాయి పల్లవి ఇప్పుడు వరుస కమిట్ మెంట్లతో బిజీగా ఉండటం వల్ల నాని ఛాన్స్ కీర్తి సురేష్ కే వరిస్తుందని అంటున్నారు. ఐతే నాని శ్రీకాంత్ ఓదెల దసరా కాంబో సినిమా వస్తే మాత్రం హీరోయిన్ గా కీర్తిని కూడా రిపీట్ చేసే ప్లానింగ్ లో ఉన్నారు. మరి సుజిత్ సినిమాలో హీరోయిన్ ఎవరో కానీ ఆ అమ్మడికి మాత్రం లక్కీ ఛాన్స్ అని చెప్పొచ్చు.

## ప్రభాస్... బాక్సాఫీస్ ఊపిరి పీల్చుకునేలా..



పాన్ ఇండియా కల్చర్ మొదలైన తర్వాత టైర్ 1, టైర్ 2 హీరోలు అందరూ కూడా దీనినే పట్టుకున్నారు. బాహుబలి సిరీస్ టాలీవుడ్ స్టార్స్ ని పాన్ ఇండియా వ్యామోహంలోకి నెట్టేసింది. కమర్షియల్ సినిమాలు చేస్తూ ప్రేక్షకులకి వినోదాన్ని అందించే స్టార్స్ కొత్త కథలపైనా శ్రద్ధ పెట్టడం మొదలు పెట్టారు. దీంతో ఏడాదికి రెండు సినిమాలు చేసే మన స్టార్ హీరోలు కనీసం ఒక్క మూవీ కూడా ఇప్పుడు తీసుకురావడం లేదు. ఒక్కో సినిమా కోసం రెండు, మూడేళ్ల సమయం తీసుకుంటు న్నారు. యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథలపైనే ఎక్కువగా దృష్టి పెడుతున్నారు. అలాగే సెల క్టివ్‌గా స్టార్ దర్శకులతోనే మూవీస్ చేస్తున్నా రు. ఈ కారణంగా స్టార్ హీరోల సినిమాలు చూడటమే గగనం అయిపోతుంది. ఇక టైర్ 2 హీరోల పరిస్థితి ఇంచుమించు ఇలాగే ఉం ది. వీరు కూడా రీజనల్ కథల జోలికి వెళ్లడం లేదు. కచ్చితంగా అన్ని భాషలలో రిలీజ్ అ య్యేలా కంటెంట్ ఉండాలని కోరుకుంటున్నా రు. అందుకే దర్శకులు కూడా కొత్త కథలు సిద్ధం చేయడానికి చాలా ఎక్కువ సమయం తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో థియేటర్స్ పూర్తిగా బోసిపోతున్నాయి. ఒకప్పుడు ఏడాది లో అందరి హీరోల సినిమాలు మేగ్జిమమ్ థి యేటర్స్ లోకి వచ్చి కళకళలాడుతూ ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కరోనా తర్వాత తెలుగు ఇండస్ట్రీలో స్టార్ హీరోల సినిమాల సంఖ్య గణనీయంగా తగ్గిపోయాయి. ఈ ఏడాది చూసుకుంటే ఇప్పటి వరకు ఒక్క మహేష్ బాబు గుంటూరు కారం తప్ప చెప్పుకోదగ్గ పెద్ద మూవీ రిలీజ్ కాలేదు. అయితే డార్లింగ్ ప్రభాస్ మాత్రం ఏడాదికి ఒకటి, రెండు సినిమాలు కచ్చితంగా రిలీజ్ అయ్యేలా చూసుకుంటున్నాడు. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ గా తిరుగులేని ఇమేజ్ తో దూసుకుపోతున్నాడు. ఆయన నటించిన కల్కి 2898ఏడీ మూవీ జూన్ 27న థియేటర్స్ లోకి రాబోతోంది. భారీ బడ్జెట్ తో వైజయంతీ మూవీస్ ఈ చిత్రాన్ని నిర్మించింది. వరల్డ్ వైడ్ గా 22 భాషలలో ఈ చిత్రాన్ని రిలీజ్ అవుతోంది. గత ఏడాది ప్రభాస్ నుంచి ఆదిపురుష్, సలార్ మూవీస్ థియేటర్స్ లోకి వచ్చాయి. ఈ ఏడాది టాలీవుడ్ నుంచి రాబోయే అతిపెద్ద సినిమా కల్కి 2898ఏడీ అందరికంటే ముందుగా రాబోతోంది. అన్ని కుదిరితే రాజా సాబ్ కూడా వచ్చేది. కానీ అది ఇంచుమించు మరో ఏడాది లోపే ప్రేక్షకుల ముందుకు రానుంది. లిస్ట్ లో ఉన్న హను రాఘవపూడి సినిమా తొందరగా స్టార్ట్ చేస్తే ఏడాది టైమ్ లోనే రావచ్చు. ఇక సందీప్ తో స్పిరిట్ మూవీ కూడా తొందరగానే ఫినిష్ కానుంది. ప్రభాస్ సినిమాలు ఓ విధంగా టాలీవుడ్ కి ఊపిరి పోస్తున్నాయి. ఆడియన్స్ సినిమాలు చూడటానికి థియేటర్స్ కి రావడానికి కూడా పెద్దగా ఇష్టపడటం లేదు. దీంతో థియేటర్స్ యజమానులు ఆందోళనకి గురవుతున్నారు. అయితే డార్లింగ్ ప్రభాస్ మాత్రం వారికి తన సినిమాలతో కొంత ఊరట కలిగిస్తున్నాడు. డిస్ట్రిబ్యూటర్స్ ని, థియేటర్స్ ఓనర్స్ కి కాస్త బ్రతికిస్తున్నాడనే మాట వినిపిస్తోంది.

## కొత్త లవ్ లైఫ్ గురించి స్టార్ హీరోయిన్



చాలా మంది సెలబ్రిటీల్లానే శృతి హాసన్ కూడా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఈ భామ తన ఫాలోవర్స్ తో కల్మషం దాపరికం లేకుండా నిజాయితీగా అన్ని విషయాలను షేర్ చేస్తుంది. ఇటీవల తన గతం గురించి శ్రుతి ప్రస్థావించింది. ఇందులో తన మాజీ గురించి మాట్లాడుతోం దని చాలా మందికి అర్థమైంది. శ్రుతి సోషల్ మీడియా క్యాప్షన్‌లో ఇలా రాసింది. నేను ఎ న్నడూ వెనక్కి తిరిగి చూడను కానీ నేను అలా చేసినప్పుడు.. నేను ముందుకు వెళ్లి కోరుకున్న దంతా చేసినందుకు చాలా ఆనందిస్తాను అని వ్యాఖ్యానించింది. శ్రుతి ఎవరి పేరును స్పష్టం గా ప్రస్తావించనప్పటికీ.. శంతనుతో విడిపో యినా దానికి తాను కలత చెందడం లేదని.. తాను చేయాలనుకున్నవి చేశానని చెబుతోంద ని అర్థమైంది. చెడు కంటితో ఎవరినీ చూడొద్ద ని అభిమానులను కోరిన శ్రుతి.. ఎవరిని చూ సి బాధపడకు.. సంతోషంగా ఉండు. అద్భు తంగా అనిపిస్తుంది! అని తన ఇన్‌స్టాలో షేర్ చేసారు. శృతి హాసన్ ఇటీవల ఆర్టిస్ట్ శంతను హజారికా నుంచి విడిపోయింది. COVID-19 మహమ్మారి సమయంలో డేటింగ్ ప్రారం భించిన ఈ జంట వ్యక్తిగత విభేదాల కారణం గా ఏప్రిల్ 2024లో విడిపోయారు. ఆ తర్వా త శ్రుతి ఏప్రిల్ 16న సోషల్ మీడియాల్లోకి తిరిగి రావడానికి ముందు ఏప్రిల్‌లో చాలా కాలం పాటు MIA (మిస్సింగ్ ఇన్ యాక్షన్)కి కూడా వెళ్లింది. తిరిగి వచ్చిన తర్వాత తన బ్రేకప్ గురించి వరుస కథనాలను పోస్ట్ చేసింది. ఆ సమయంలో నా జీవితం రీ-కాన్ఫి గరింగ్ చేసే దశలో ఉందని శ్రుతి పేర్కొంది. శ్రుతి తన అనుచరులకు వారు ఎవరూ (మాజీ ప్రియులు) క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. దాదాపు నాలుగేళ్ల పాటు శాంతను హజారికాతో సహజీవనం చేసిన త ర్వాత శృతి హాసన్ బంధం ముగిసింది. మూ డు నెలల క్రితం ఈ జంట విడిపోయినట్టు క థనాలొచ్చాయి. తాను ఒంటరిగా ఉన్నానని, అయితే ఎవరితోను మింగిల్ అవ్వడానికి ఇం కా సిద్ధంగా లేనని తెలిపింది. గతంలో శ్రుతి హాసన్ హీరో సిద్ధార్థ్ తో డేటింగ్ చేసినా బ్రేక ప్ అయింది. ఆ తర్వాత విదేశీ మైఖేల్ కోర్సలే తో ప్రేమలో పడింది. అతడితోను బ్రేకప్ అ నంతరం శంతను హజారికతో డేటింగ్ చేసిం ది. ఇటీవలే ఈ జంట కూడా చివరికి బ్రేకప్ అయింది. సోషల్ మీడియాల్లో శ్రుతి తాజా సందేశం అభిమానుల్లో చర్చగా మారింది. త న పాత పరిచయాలు బ్రేకప్ లతో తాను కలత చెందనని శ్రుతి సందేశం ఇస్తోందా? త్వరలో నే కొత్త లవ్ లైఫ్ కి శ్రీకారం చుడుతుందా? అంటూ అభిమానుల్లో ఆసక్తి మొదలైంది.

# గంట్ల తాతారావు సేవలు చిరస్మరణీయం



సింహాచలం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ ఉద్యోగిగా పెందుర్తి మండల పరిషత్ లో సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించిన గంట్ల తాతారావు సేవలు చిరస్మరణీయమని పెందుర్తి మండల పరిషత్ అధ్యక్షురాలు మధుపాడ నాగమణి కొనియాడారు. గురువారం ఇక్కడ సింహాచలం గోశాల వద్ద వారి కుటుంబ సభ్యులు తాతారావు ప్రధమ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సంతాప సభలో నాగమణి మాట్లాడుతూ అంకిత భావముతో విధులు నిర్వహించి ప్రజలు మన్ననలు పొందిన ఘనత తాతారావు కి దక్కింది అన్నారు... ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో పెందుర్తి మండల పరిషత్ అత్యంత ప్రాచుర్యము పొందిందన్నారు. ఎంతో మంది ఉద్దండులు ఇక్కడ నుంచే తమ రాజకీయ ప్రస్థానం ప్రారంభించడం జరిగింది అని అధికారులు వారి కేరీర్ను ఇక్కడే ప్రారంభించిన వారు ఉన్నారని అటువంటి పరిషత్ లో తాతారావు దశాబ్దాలు ఎనలేని సేవలు అందించి వారి మన్ననలు పొందడం ఎంతో గొప్ప విషయం అన్నారు.. కార్యక్రమం లో సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు,, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు వారి కుటుంబం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# 21 నుంచి ప్రాచీన నాణాలు, స్టాంపులు, నోట్ల ప్రదర్శన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రాచీన నాణాలు, స్టాంపులు, నోట్ల ప్రదర్శనను ఈ నెల 21 నుండి 23 వరకు రాంనగర్ లయన్స్ కమ్యూనిటీ సెంటర్ లో విష్ణుపెక్స్-2024 పేరున మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు ది న్యూమిస్మాటిక్, ఫిలాటెలిక్ సొసైటీ ఆఫ్ విశాఖ ప్రెసిడెంట్ వి.సిహెచ్.వి.రామ గుప్తా తెలియజేశారు. విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న సాయంత్రం 5 గంటలకు జరిగే ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ పూర్వ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్

డి.ఎస్.ఎస్.వి. వర్మ హాజరవుతున్నారన్నారు. గౌరవ అతిథిగా అచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.బాల మోహన్ దాస్ హాజరై "రిలీజ్ ఆఫ్ మై స్టాంప్ ఆన్ 65 ఇయర్స్ ఎక్సలెన్స్ బై లయన్స్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం" ప్రత్యేక స్టాంపును విడుదల చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో విశాఖ లయన్స్ క్లబ్ 316 ఏ అధ్యక్షులు ఎం.ఎం.మహేష్, సెక్రటరీ వి.వి.నరసింహనాయుడు, విష్ణుపెక్స్-2024 ప్రాజెక్ట్ లైజన్ దుర్గాప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. ప్రదర్శన కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు. సొసైటీ కార్యదర్శి కె. కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రాచీన నాణాలు, స్టాంపులు, నోట్ల ప్రదర్శన ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందిస్తుందన్నారు. ప్రదర్శనలో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణా జిల్లాల నుండి సుమారు 30 మంది మెంబర్లు, అసోసియేషన్ సభ్యులు 15 మంది పాల్గొంటారని తెలిపారు. ప్రదర్శనలో శాతవాహనులు, ఇక్ష్వాకులు, కుషానులు, చేరా, చోళ, పాండ్యరాజుల బంగారు, వెండి నాణెములు, స్వతంత్ర సంస్థాన రాజుల నాణెములు, ఇతర దేశాల్లో ప్రత్యేకంగా తయారు చేసిన బంగారు కరెన్సీ నోట్లు, స్టాంపులు, రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసిన పది రూపాయల నుండి వెయ్యి రూపాయల వరకు నాణెములు ఉంటాయన్నారు. దేశంలో బ్రిటిష్ వారి హయాంలో చలామణి అయిన దమ్మిడీ నుంచి రూపాయి వరకు బ్రిటిష్ నాణెములు, ఆస్ట్రేలియా దేశంలో ఒక కేజీ వెండితో తయారైన 30 డాలర్ల విలువ గల వెండి నాణెము, 120 దేశాల్లో చలామణి అయిన నోట్లు, 1947 నుండి నేటి వరకు భారతదేశంలో చలామణి అయిన నాణెములు, ఫ్యాన్సీ నెంబర్ నోట్లు, భారతీయ తపాలా శాఖ ప్రత్యేకంగా వెండితో తయారుచేసి బంగారు పూత పూసిన ప్రత్యేక తపాలా బిళ్ళలు, భారతీయ తపాలా బిళ్ళలు రకాలు ఇంకా ఎన్నో ప్రదర్శిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కోశాధికారి శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

# డైట్ కళాశాలలో డిప్లొమా ఫ్రెషర్స్ కోసం ఓరియంటేషన్ ప్రోగ్రామ్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ తన కొత్త బ్యాచ్ డిప్లొమా విద్యార్థులను సంస్థ యొక్క దృష్టి, లక్ష్యం మరియు విలువలతో పరిచయం చేయడానికి ఉద్దేశించిన ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌తో స్వాగతించింది. క్యాంపస్వాతావరణం, విద్యాపరమైన అంచనాలు మరియు పాఠ్యేతర అవకాశాలతో ఫ్రెషర్‌లకు పరిచయం చేయడానికి ప్రోగ్రాం రూపొందించబడింది

ఈ కార్యక్రమంలో అధ్యాపకుల నుండి తెలివైన చర్చలు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, ఐస్ బ్రేకింగ్ కార్యకలాపాలు ఉన్నాయి. లైబ్రరీ సౌకర్యాలు, విద్యార్థి కౌన్సెలింగ్ మరియు ప్లేస్‌మెంట్ సహాయం వంటి సంస్థ యొక్క సహాయ సేవలను కూడా విద్యార్థులు పరిచయం చేశారు.ఇన్స్టిట్యూట్ చైర్మన్ దాడి రత్నాకర్ ప్రేరణ ప్రసంగంతో కార్యక్రమం ముగిసింది. విద్యార్థులు తమ విద్యా ప్రయాణాన్ని ఉత్సాహంగా, అంకితభావంతో ఆదరించాలని ప్రోత్సహించారు.తల్లిదండ్రులు తమ పిల్లల అభివృద్ధి పట్ల చూపే గంభీరత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌తో, డైట్ విద్యార్థులు ఎదగడానికి, నేర్చుకోవడానికి మరియు విజయం సాధించడానికి సహాయక మరియు సమగ్ర వాతావరణాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది."డైట్ డిప్లమో ప్రిన్సిపాల్ డా.దుర్గా శ్యామ్ ప్రసాద్ తన ప్రసంగంలో విద్యార్థుల సమగ్ర వికాసానికి సంస్థ అందిస్తున్న అకడమిక్ సహాయాన్ని గురించి మాట్లాడారు.

ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ డా.ఆర్. వైకుంటరావు, అకడమిక్ కోఆర్డినేటర్ శ్రీ ఎ.కృష్ణనాగ్, డిప్లొమా కోఆర్డినేటర్ శ్రీమతి ఎన్.సరితా రాణి, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ దుర్గమాంబ పండుగ





పరవాడ, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రమైన పరవాడ గ్రామ ఇలవేల్పు శ్రీ దుర్గమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము 5గం.ల నుండి భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు అమ్మవారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాదాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ,వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, ఆలయ ధర్మకర్త పైల పోతునాయుడు(పెద్దింటి) ,ఉప సర్పంచ్ బండారు రామారావు ,సాధన సంస్థ అధినేత పైల గోపాలకృష్ణ ,టీడీపీ నాయకులు పైల సన్యాసిరావు మాస్టర్, పైల రామ చంద్రరావు, పూజారి పైల నరసింగరావు(పెద్దింటి) , పెద్ద చెరువు ఆయకట్టుదారుల సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్ పైల హరీష్ ,గండి ఈశ్వరరావు, పైల సూర్యనారాయణమూర్తి వ్రి హరి, పైల పైడం నాయుడు (గరగ) పైలా అప్పారావు, పైల ప్రసాద్ , పైల కృష్ణ, బండారు రాజు, చుక్క గోపి , రాజన సత్యం, యూత్ సభ్యులు , అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సమర్ధ పాలకుడొచ్చాడు -సు పరిపాలన తెస్తాడు



చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం



ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణమ్ చేస్తున్న పవన్ కళ్యాణ్



ప్రధానికి శ్రీవారి జ్ఞాపిక బహుకరిస్తున్న చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు

అయిదేళ్లపాటు ఆంధ్రప్రదేశ్ విధ్వంస పాలనలో చిక్కుకుని విలవిల్లాడిన పరిపాల నని రానున్న ఐదేళ్లలో గాడిన పెట్టి సుపరి పాలన అందించగల అపార అనుభవం వున్న సమర్ధుడైనా పాలకుడొచ్చాడు- సుపరి పాలకుడొచ్చాడని ఆంధ్ర రాష్ట్రము మురిసి పోతోంది. ఐదేళ్ళ క్రితం ప్రజా వేదిక కూల్చటంతో మొదలెట్టిన విధ్వంస పాలన "ల్యాండ్ టైటిల్ యాక్ట్ "తో విధ్వంసంగానే ముగిసింది.వాక్ స్వాతంత్ర్యం కోల్పోయి, మౌలిక వసతులు క్షీణించి , అదేమని అడిగితే దేశ చరిత్రలోనే ఎక్కడా ఎప్పుడు లేని విధంగా అన్యాయాన్ని అడ్డుకోవల్సిన ప్రభుత్వ నేతలే అక్రమ కేసులు బనాయించే దుర్మార్గపు చర్యకు శ్రీకారం చుట్టి ఈ దౌర్భాగ్యపు ఆనవాయితీని గ్రామంలో గల్లీ నుండి పట్టణ, నగర స్థాయిలకి పాకించారు. అడ్డగోలుగా బనాయించిన కేసులకు ప్రజలు మౌనముద్ర దాల్చిన దుస్థితి చెప్పలేనిది, చెప్పతరం కానిది.ఇలాంటి స్థితిలో బురదలో రాయి వేసే చొరవ ప్రజలు చెయ్యలేక పోయారు. ఆ ప్రభుత్వం అధికారం వచ్చేనాటికి రాష్ట్రంలో ఒకటి అరా తప్ప అన్ని రోడ్లు పాలు పారబోసి ఎత్తుకునేవిలా ఉండేవి. రాను రాను పట్టించుకోక పోవ టంతో అవి వామనగుంటల్లా మారి గొయ్యేదో సుయ్యేదో తెలియని రీతిగా మారిపోయాయి. ఒక వేళ అదేమని అడిగితే అయినదానికి కానీదానికి అక్రమ కేసులు పెట్టి, కేసులతో అలసి పోయేలా చేసి ప్రజల్లో ఏమీ నోరెత్తి అడగకుండా ప్రజలను వేధించారు.పైగా ఒక సామాజక రక్షణ కోసం వున్న చట్టాన్ని దారుణంగా దుర్వినియోగం చేసిన దుర్నీతి కి ప్రజలు చీదరించుకున్నారు.

ఇలా ఉండగా విద్యుత్ పై 9 సార్లు రేట్లు పెంచి వంద బిల్లు కి రెండు రెట్లు వివిధ పేర్లతో సర్ చార్జీల భారం, ఆఖరికి చెత్త పన్ను వేసిన చెత్త పాలనతో విసిగి వేసారిన ప్రజలు, నాలుగు చక్రాలా వాహనం ఉంద ని, విద్యుత్ ఎక్కువ యూనిట్లు కాల్చారని తదితర కారణాలతో రేషన్ కార్డులు, ఇతర ప్రభుత్వ పథకాలు నిలిపివేశారు. ఆ ఐదేళ్ల కాలాన్ని పీడకలలా, ఎప్పుడు పీడా వదులు తుందా అని మౌనంగా భరించారు.ఈ వేధింపులతో ఐదేళ్లు అలసిన ప్రజలకు ఈ కాలం ఓర్పు కూడా నేర్పింది. ఎట్టకేలకు చారిత్రాత్మకమయిన రోజు జూన్ 4వతేదీన ఓట్ల లెక్కింపు రోజు రానే వచ్చింది.

ఈ చారిత్రత్మకమైన రాష్ట్ర చరిత్రలో కనీ విని ఎరుగని రీతిలో ఎన్ డి ఏ కూటమి కి మెజారిటి ఇచ్చి నిశ్శబ్ద విప్లవానికి తెర తీశారు. ఆతొలగిన తెరవెనుకే పరిపాలనా దక్షులు, గొప్ప విజనరి నారా చంద్రబాబు నాయుడు భారీ మెజారిటితో తెరమీదకి రావటంతో, గత ఐదేళ్ల కష్టం నిష్ఠురాలు, అక్రమ కేసులు, జైళ్లు, దౌర్జన్యాలకు తెరదించేశారు ఆంధ్రప్రదేశ్ ప్రజలు కనీ విని ఎరుగని దారుణమైన పాలననుండి విముక్తులయ్యారు.

గుండెల నిండా ఊపిరి,స్వేచ్ఛా వాయు వులు పీల్చటం మొదలయ్యింది.

జూన్ 13 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబు నాయుడు ప్రధాని నరేంద్రమోది, పలువురు కేంద్రమంత్రులు అతిధులుగాను, లక్షలాది ఎన్ డి ఏ పక్షాల అభిమానులు సాక్షులుగా విచ్చేసిన ఆ మహా సభలో పదవి స్వీకారం చేయటంతో ఒక పీడకలలాంటి ఐదు ఏళ్ల పాలన ముగిసింది. విచ్చుకున్న వెలుగురేకుల్లా మహానేత సారథ్యంలో సుపరిపాలనకు అంకురార్పణ జరిగి, మంచి ప్రభుత్వ పాలన మొదలయ్యింది. నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా జూన్ 15 వ తేదీన చార్జీ తీసుకున్న వెంటనే హామీ ఇచ్చిన విధంగా షుమారు 16 వేలకు పైగా ఉపాధ్యయ ఉద్యోగాల నియామకానికి గాను మొదటగా మెగా డి ఎస్ సి ఫైల్ పై మొదటి సంతకం చేశారు. ఇంకా రైతులు, భూమి కలిగిన వారి గుండెల్లో గుబులు రేపిన లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ రెండవ సంతకం,శ్రామిక, కార్మిక పేద వర్గాలవారికి నామమా త్రపు ధరకు అమ్మలా మంచి భోజనము పెట్టే అన్నా కాంటీన్ల పునరుద్ధరణ ఫైల్ పై మూడవ సంతకం, నాల్గవది నైపుణ్య గణణ ఫైల్ పైన, ఇక ఐదవ సంతకం సామాజిక పెన్షనల ఫైల్ పైన చెప్పిన విధంగా . ఎన్నికల వాగ్దానం చేసింది చేసినట్లు చేసి చూపారు. అదీ అసలు సిసలు పాలకుడంటే! వృద్ధాప్య పెన్షన్లు మూడు నుండి నాలుగు వేలు,దివ్యాంగులకు మూడు నుండి ఆరు వేలు, తీవ్ర అనారోగ్యం భారిన పడిన రోగులకు ఐదునుండి 15 వేలకు, కిడ్నీ బాధితులకు ఐదు నుండి పది హేను వేలకు నెల నెలా పెంచుతూ ఐదవ సంతకం చెయ్యటంతో పెన్షన్ దారుల్లో చెప్పలేని ఆనందం కలిగించింది. అసలు సిసలు పాలకుడంటే చంద్రబాబు నాయుడే అని నిరూపించాయి ఈ ఐదు సంతకాలు.

ఇక పోతే గత అయిదేళ్ళుగా అమరావతిని పాడుపెట్టేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంకి అమరావతి రాజధాని అంటే అంత కసి ద్వేషము ఎందుకు రగిలాయెా! ఆయనకే తెలియాలి.ఇంకా అయనపాలనలో అరాచకాలు, దౌర్జన్యాలు, కుంభ కోణాలు,ఇసుక, బుసుక, మట్టి మన్ను మశానం ఇలా ఎన్నో ఎన్నో.

ఇక నేతలను ఎవ్వరిని బయట సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు జరగకుండా కట్టడి చెయ్యడం ,వున్నవి ఉన్నట్లు తనకు అనుకూలంగా లేని వార్తలు రాసిన , సోషల్ మీడియాలో ఏమైనా ఫార్వర్డ్ చేసినా సరే పాత్రికేయులని కూడా వున్న విధంగా అరెస్టు చేసి మీడియా రంగాన్ని గుప్పెట్లో పెట్టుకోవాలని చూడటం లాంటి దారుణాలు జర్నలిస్టులు మరువలేని విషయం.

పైగా పచ్చ మీడియా అని మీడియా కి రంగులు పులిమిన పిచ్చిదనమొకటి ఈ అయిదేళ్ల కాలంలో ప్రాచుర్యం పొందించారు కూడా. ఇవతలి వారు ఊరుకోరుకదా! బులుగు మీడియా అంటూ బదు లివ్వ టంతో మీడియా రంగం రెండుగా చీలి పోయిదని చెప్పకతప్పని దుర్మార్గపు స్థితి తెచ్చారు.

ముఖ్యంగా అసలు విషయానికి వస్తే ఎన్ డి ఏ కూటమి జూన్ 4 వ తేదీ ఓట్ల లెక్కింపులో భారీ విజయం పొందటంతో ప్రజల్లో పెచ్చరిల్లిన ఆనందోత్సహాలు మిన్నం టాయి. ఆదేసమయంలో వివిధ పేర్లతో నొక్కిన బటన్లు, నగదు పథకాలు విజయాన్నందిస్తాయి అనుకుని భ్రమలో ఉన్న "వై సి పి" కి దాని నేతకి కేవలం 11సీట్లలో విజయాన్ని అందించి ప్రతిపక్ష హెూదాకూడా లేకుండా పాతాళానికి తొక్కేసారు.కారణం ఒకరు ఒకసారి మాయమాటలు చెప్పి నమ్మించవచ్చు ఎవరూ అందరిని ఎల్లకాలం నమ్మించలేరు అనేది ప్రజలకు బాగా తెలిసింది.

ఇక రాజధాని అమరావతి అప్పటివరకు పాడుబడిపోయినట్లుగా ఉండేది. కాని ఎన్ డి ఏ కూటమిని భారీ విజయం వరించిన కొన్ని గంటల్లోనే అమరాతి లో అడవిలా పెరిగిన పొదలు, కంపలు, తుప్పలు తొల గించటానికి షుమారు 125 నుండి 150 బుల్డోజర్లు నిర్విరామంగా పనిచేస్తూ వాటిని తొలగిస్తున్నాయి.మూసుకుపోయి న రోడ్స్ ఇప్పుడు పూర్వపు రూపాన్ని సంతరించుకుం టున్నాయి, అంధకారంలో వున్న సీడ్ యాక్సిస్ రోడ్ పూర్వపు అందం సంతరించు కుని రాత్రి వేళల్లో ఎల్ ఈ డి దీపాల కాంతుల్లో దగద్ధమనాయంగా వెలిగిపోతోంది. రాజధాని అమరావతిలో నిలిచిపోయిన భవన నిర్మాణం పనులు ప్రారంభం అవటంతో పనుల కోసం విజయవాడ గుంటూరులకు వెళ్లి వెతుక్కునే వందలాది మంది స్థానిక గ్రామాల కార్మికులకు ఇప్పుడు వారు వున్నచోటే పనులు దొరుకుతున్నాయి. శరవేగంగా అమరావతి రాజధాని పనులు మొదలయ్యాయి. అప్పుడు పాడుపెట్టి, ఇప్పుడు మెరుగులు దిద్దేది అదే అధికారులు. కాకపోతే ప్రభుత్వాన్ని నడిపే వారి ఆలోచనా విధానాలే ఈ అంతరానికి కారణం.

ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని ప్రభుత్వానికి ఊపిరి సలపని పని. అయినా పని రాక్షసుడుగా పేరొందిన చంద్రబాబు నాయుడు, పట్టు దలకు మారుపేరైన డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తో పాటు సమ సామాజక వర్గాలకు సమతుల్యం జోడించి నియమించిన పిడుగుల్లాంటి, చూసి రమ్మంటే కాల్చి వచ్చే సభ్యతా సంస్కారా లున్న మంత్రుల బృందంతో కలసి ప్రస్తుతం అట్టడుగుకు చేరిన రాష్ట్ర అభివృద్ధి పనులు , సంక్షేమ కార్యక్రమాలను చేపట్టటంతో పాటు మరోవైపు గత అయిదేళ్లు గా అడ్డు అదుపు లేకుండా గ్రామ, వార్డు స్థాయి నేతల నుండి అమాత్యులు వరకు చేసిన లెక్కలేనన్ని అక్రమాలపై విచారణ జరిపించటం లాంటి చర్యలపై గుక్క తిప్పుకోకుండా శ్రమించేందుకు సమాయాత్తం అవుతున్నారు. ఆర్థిక శాస్త్రంలోనిష్టా గరిష్ఠులైన ముఖ్యమంత్రి కి రాష్ట్రాన్ని అప్పులనుండి గట్టెక్కించటానికి అవసరమైన సంపద సృష్టించటం ఎలాగో బాగా తెలుసు అనేది రాష్ట్ర ప్రజలకు, ఆర్థిక నిపుణులకు కూడా బాగా తెలుసు. అందుకే ఇటీవల వరకు గ్రామ స్థాయి నుండి నగర స్థాయి వరకు ప్రశాంతత లేకుండా గడిపిన ప్రజలు ఇప్పుడు ప్రశాంతంగా, నిబ్బరంగా, నిచ్చింతగా వుంటూ "పాలకుడొచ్చాడు -సుప రిపాలన తెస్తాడు అనుకుంటూ వాడవాడలా సంబరాలు ఆనందంగా ఇంకా జరుపు కుంటూనే ఉన్నారు.



చలాది పూర్ణచంద్ర రావు
సీనియర్ ఉపాధ్యక్షులు
అఖిల భారత వార్తాపత్రిక ఉద్యోగుల సమాఖ్య,
(AINEF) న్యూ ఢిల్లీ.
9491545699

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.ravi kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారు మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.